# రోడ్డు ప్రమాదాల నివారణకే అరైవ్ అలైవ్ కార్యక్రమం

## అరైవ్ అలైవ్‌పై జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు... నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్







**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 13 ( నినాదం)**

నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణకు అరైవ్ అలైవ్ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పిలుపునిచ్చారు. ప్రజల భాగస్వామ్యంతోనే రోడ్డు భద్రత సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తోన్న అరైవ్ – అలైవ్ లో భాగం గా రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా కల్వకుర్తి మండలం తర్మికల్ గ్రామపంచాయతీలో సోమవారం "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని సోమవారం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ముఖ్య అతిథిగా హాజరై, గ్రామ సర్పంచ్ వరలక్ష్మి స్వంత నిధులతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించారు గ్రామ భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణలో సాంకేతిక పరిజ్ఞానం పాత్ర ఎంతో ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ...,.-- నేటి నుండి ఈ నెల 18వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలు మరియు మున్సిపాలిటీలలో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజల భద్రత, సంక్షేమమే లక్ష్యంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా గ్రామ స్థాయిలో సర్పంచులు, యువత, అధికారులు కలిసి రోడ్డు ప్రమాదాల నియంత్రణలో చురుకైన పాత్ర పోషించాలని అన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా గ్రామాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అజాగ్రత్తగా వాహనాలు నడపడం వల్ల జరుగుతున్న ప్రమాదాలు కుటుంబాలను ఆర్థికంగా, మానసికంగా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని చెప్పారు. పాదచారులు కూడా జాగ్రత్తగా రోడ్లు దాటాలని, నిర్దేశిత జీబ్రా క్రాసింగ్‌లను వినియోగించాలని చెప్పారు. ప్రజల సహకారంతోనే ప్రమాదాలను తగ్గించవచ్చని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని స్పష్టం చేశారు. ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడం, ట్రాఫిక్ నిబంధనల పట్ల బాధ్యతాయుత ప్రవర్తనను అలవరచడం, రోడ్డు ప్రమాదాలను తగ్గించి, ప్రాణ నష్టాన్ని నివారించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. గ్రామాల్లో ఆరోగ్యం, విద్యతో పాటు ప్రజల భద్రతకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని, అదేవిధంగా గుడుంబా, గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కల్పించే గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో అధికారులతో కలిసి మొక్కలు నాటారు. రోడ్డు ప్రమాదాల సమయంలో ప్రాణాలను కాపాడగల ప్రథమ చికిత్స, ముఖ్యంగా సిపిఆర్ (CPR) నిర్వహణపై ప్రజలకు శిక్షణ ఇచ్చారు. కలెక్టర్ గ్రామంలోని బ్లాక్ స్పాట్ ప్రాంతాలను పరిశీలించి, వాహనదారులకు స్పష్టంగా రహదారి కనిపించేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరాన్ని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అదనపు ఎస్పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... జిల్లా పోలీస్ శాఖ నుండి ప్రమాదాల నివారణపై అరైవ్ అలైవ్ కార్యక్రమాలతో ప్రతిరోజు అవగాహన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో చిన్న బాలు, గ్రామ సర్పంచి వరలక్ష్మి, కల్వకుర్తి డి.ఎస్.పి, తాహసిల్దార్ , అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్ ఫలితాల్లో జిల్లాలో తిరుగులేని కాకతీయ

## కాకతీయకు స్టేట్ మొదటి, రెండవ ర్యాంకు స్థాయి మార్కులు

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 13 (నినాదం):**

ఇంటర్మీడియట్ ఫలితాలలో కాకతీయ స్టేట్ ఫస్ట్, సెకండ్ ర్యాంకులు సాధించి నిజామాబాద్ జిల్లాలో కాకతీయ సత్తా చాటింది. 2025–26 ఇంటర్ ఫలితాలలో కాకతీయ జూనియర్ కళాశాలకు చెందిన సీనియర్ ఇంటర్ ఎంపిసీ విద్యార్థిని మృదుల 996/1000 మార్కులతో స్టేట్ ఫస్ట్, బైపీసీలో తుబా ఫాతిమా 993/1000 , బి కావ్య 993/1000 లు నాలుగో ర్యాంకు సాధించారు. హనీ యా ఉమేమా 991 మార్కులు, వై గౌతమీ 991, డి కౌచిత 987, ఎ. సంజన 987, సిహెచ్ వైష్ణవి 987, ఎన్ రూపానీ 987, కే. కీర్తి 986, టి నిత్య శ్రీ 986, కే అశ్రీత 984 మార్కులతో స్టేట్ ర్యాంకులు సాధించారు. జూనియర్ ఇంటర్మీడియట్ లో బి . మనోజ్ఞ ఎంపీసీలో 468/470 , ఆర్ అక్షిత 468, ఎస్ భవానీ 467, సాకేత్ 467, ఇస్రా మహీన్ 467, జే శ్రీ నిత్య 467, బైపీసీలో సాయి విగ్నత 436, తమన్నా నాజ్ 436, ఎంఇసీలో శ్రీ వేద 487 మార్కులు సాధించారు.కాకతీయ కళాశాలలో స్టేట్ ర్యాంక్ స్థాయి మార్కులను సాధించిన విద్యార్థులను జిల్లా విద్యాశాఖాధికారి అశోక్ కుమార్ అభినందించారు ఫలితాల అనంతరం కాకతీయ క్యాంపస్ లో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాకతీయ విద్యా సంస్థల చైర్ పర్సన్ విజయలక్ష్మి మాట్లాడుతూ కాకతీయ విద్యార్థులు ఈ విద్యా సంవత్సరం ఫలితాల శుభారంబాన్నిచ్చారు అన్నారు. ఇంటర్ అద్భుతమైన ఫలితాలకు అధ్యాపకుల ప్రోత్సాహం, విద్యార్థుల లో పోటీ తత్వంతో సాధ్యమైందని అన్నారు. కళాశాలకు చెందిన 90 శాతం మంది విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలతో కాకతీయ రికార్డులను మున్ముందుకు కొనసాగించడం, భవిష్యత్తులో మంచి ఫలితాలకు నాంది అన్నారు. మంచి ఫలితాల సాధనకు పాటుపడిన అధ్యాపకులు, తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకతీయ విద్యా సంస్థల డైరెక్టర్ లు చెరుకూరి రజిని కాంత్, రామోజీ, తెజస్విని, రాజా తదితరులున్నారు.

# రోడ్డు భద్రత ప్రమాణాలు ప్రతి ఒక్కరూ తప్పక పాటించాలి

## సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, సి ఐ నాగార్జున ఎస్ఐ కురుమూర్తి

**కల్వకుర్తి ఏప్రిల్ (నినాదం)**

వెల్దండ మండల కేంద్రము లో నిర్వహించిన రోడ్డు భద్రత సూచనలో భాగంగా పోలీస్ సూచనలు ప్రతి ఒక్కరూ పాటించాలని వెల్దండ సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘువీర్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక (99 రోజులలో భాగంగా అరైవ్ అలీవ్ క్యాంపెయిన్ – 2026 ట్రాఫిక్ రూల్స్ పైన అవగాహన కార్యక్రమం గ్రామ పంచాయితీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ



వెంకటయ్య గౌడ్ అధ్యక్షతన సోమవారం నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా వెల్దండ సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘువీర్ రెడ్డి,సబ్ ఇన్స్పెక్టర్ కురుమూర్తి పాల్గొని మాట్లాడారు మైనర్ బాలురకు వాహనాలు ఇవ్వ కూడదని,ప్రతిఒక్కరు తప్పనిసరి హెల్మెట్ వాడాలని సూచించారు, ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలు జరగకుండా జాగ్రత పడాలని అన్నారు, వివిద పనులపై వాహనములు నడుపువారు క్షేమంగా తిరిగి రావాలని విజ్ఞప్తి చేసారు , ఏదైనా జరగరాని, సంఘటన జరిగితే వారి కుటుంబం పడే బాధ వర్ణనాతీతం అని తెలిపారు. ఏ సమస్యలు వచ్చినా పోలీసు వ్యవస్థ అండగా ఉంటుందని తెలిపారు. పోలీసులతో సమన్వయం కోసం గ్రామ సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్ర శ్రీనివాస్, పంచాయితీ కార్యదర్శి గిరి, వార్డు సభ్యులు పాలాది మల్లీశ్వరి రంగనాథం, గుద్దటి కిష్టల్, మసిగుండ్ల వెంకటేష్,పిల్లి దేవేందర్, బాదేపల్లి రమేష్, ఎస్ శేఖర్, రవీందర్ రెడ్డి, నాయకులు రషీద్, మట్ట భరత్,తిరుపతి రెడ్డి, ముదిగొండ రమేష్, మరేపల్లి శ్రీను , పుల్లయ్య, విష్ణు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జయంతులను వాడవాడలా జరపాలి

## ఆత్మకూర్ జూనియర్ కళాశాల అధ్యాపకులు కురుమూర్తి

**అమరచింత, ఏప్రిల్ 13, (నినాదం):**



మహనీయుల జయంతి ఉత్సవాలను కులాలకు మతాలకు అతీతంగా వాడవాడలా జరపాలని ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు దళిత సంఘం నాయకులు అనుముల కురుమూర్తి పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం ఆయన నినాదం తో మాట్లాడుతూ ఏప్రిల్ నెల మాసం మొత్తం మహనీయులు పుట్టిన నెలగా ఆయన అభివర్ణించారు. ఏప్రిల్ 5 బాబు జగ్జీవన్ రామ్, 11 జ్యోతిరావు పూలే,14 భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తో పాటు మరి ఎంతమంది మహానుభావులు ఈ నెలలోనే జన్మించినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రపంచంలో రెండవ మేధావి అయిన అంబేద్కర్ జయంతులను ఎస్సీ బీసీ మైనార్టీలు ప్రతి ఒక్కరు వాడవాడలో ఆయన జయంతులను జరపాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగమైన భారత రాజ్యాంగాన్ని మనకు ఆయన అందించకపోతే నేడు పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. భారతదేశంలోనే ఎక్కువగా విగ్రహాలు అంబేద్కర్ వి ఉన్నాయంటే ఆయన మేధావి అని ప్రతి ఒక్కరు ఒప్పుకున్నట్లే అని అన్నారు. నేడు ఆయన జయంతిని ఘనంగా నిర్వహించాలన్నారు. రాజ్యాంగంలో ఎస్సీలకే కాకుండా బీసీలు మైనార్టీలు అగ్రవర్ణాలకు అన్ని హక్కులు కల్పించబడ్డాయి అన్నారు. స్త్రీలకు, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ప్రసూతి సెలవులు, ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ, సమానత్వపు హక్కు, భావ స్వేచ్ఛ, వాక్ స్వాతంత్రం, ఆస్తి హక్కు రాజ్యాంగంలో పొందుపరచడం వల్లే సమాజంలో ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా జీవిస్తున్నారని పేర్కొన్నారు. మహనీయుడు అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ప్రతి ఒక్కరు నిర్వహించాలని కోరారు.



# పేద ప్రజలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి

## బాధితురాలికి చెక్కు అందజేసిన మాజీ ఎంపీటీసీ శ్రీనివాస మూర్తి

**కల్వకుర్తి ఏప్రిల్ 13 (నినాదం)**

తలకొండపల్లి మండలంలోని వెల్జాల్ గ్రామానికి చెందిన రోళ్ల వెంకటమ్మ అనారోగ్యంతో బాధపడుతూ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు మంజూరు చేయించిన కాంగ్రెస్ నాయకులు జి శ్రీనివాస మూర్తి మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో వైద్య ఖర్చులకు సీఎం సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందన్నారుసీఎం సహాయ నిధి లబ్ధి దారురాలు రోళ్ల వెంకటమ్మ (అల్వాల్) 38000 రూపాయల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందిస్తున్న మార్కెట్ కమిటీ డైరెక్టర్ సి.వెంకట్ రెడ్డి మరియు మాజీ ఎంపీటీసీ జి శ్రీనివాస మూర్తి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును మంజూరు చేయించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి మరియు వెల్జాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు లబ్ధిదారులుసి.వెంకట్ కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ లు బి నర్సింలు, ఎం.ఎ.అజీజ్ నాయకులు లకు మల్ల మల్లేష్,వద్దే రాజు, ఏ శ్రీకాంత్ గౌడ్ దుబ్బ నరేష్, పులిజాల విష్ణు , ఆప్తాబ్ తది తరులు పాల్గొన్నారు

# జాతీయ సాఫ్ట్ బాల్ అండర్-14 పోటీలకు నారాయణ విద్యార్థి నిహాల్ చంద్ర ఎంపిక

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 13 (నినాదం)**



ఈ నెల 16 నుండి 22 వరకు ఢిల్లీలో జరిగే 69వ స్కూల్ గేమ్స్ జాతీయ సాఫ్ట్ బాల్ అండర్–14 పోటీలకు ఆర్మూర్ నారాయణ విద్యార్థి మర్కంటి నిహాల్ చంద్ర ఎంపికైనట్లు ప్రిన్సిపల్ రజిని కుమారి తెలిపారు. గత నెల 7 నుండి 9 వరకు నెల్లికుదురు, మహబూబాబాద్ జిల్లాలో జరిగిన 69వ రాష్ట్ర స్కూల్ గేమ్స్ సాఫ్ట్ బాల్ పోటీలలో నారాయణ హై స్కూల్ ఆర్మూర్ విద్యార్థి మర్కంటి నిహాల్ చంద్ర జిల్లా జట్టుకు సారథ్యం వహించి జట్టు విజయానికి కీలక పాత్ర పోషించాడన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఘనంగా సన్మానం నిర్వహించారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించడం ఎంతో అభినందనీయమని తెలిపారు. అనంతరం ఏజీఎం శివాజీ పటేల్ మాట్లాడుతూ మర్కంటి నిహాల్ చంద్ర సాధించిన విజయం కేవలం వ్యక్తిగత గౌరవమే కాదని, మన పాఠశాలకు, జిల్లాకు గర్వకారణమన్నారు. క్రమశిక్షణ, కష్టపడి సాధన చేయడం, గురువుల మార్గదర్శనం ఉంటే ఎవరైనా జాతీయ స్థాయికి ఎదగగలరని ఈ విజయం నిరూపించిందన్నారు. భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పాఠశాలల జీఎం గోపాల్ రెడ్డి, డీజీఎం వెంకట రమణ రెడ్డి,వ్యాయామ ఉపాధ్యాయులు మీనా, మోహన్ తదితరులు కూడా అభినందించారు."

# రోటరీ క్లబ్ అందజేసే సేవలను సద్వినియోగం చేసుకోవాలి

## సమాజ సేవలో రోటరీ క్లబ్ ముందు వరుసలో ఉంటుంది

## అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 13 (నినాదం) :**

సమాజ సేవలో రోటరీ క్లబ్ ఎప్పుడూ ముందు వరుసలో ఉంటుందని, నగరవాసులు రోటరీ క్లబ్ అందజేసే సేవలను సద్వినియోగం చేసుకోవాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. నగరంలోని బర్కత్ పుర లో గల రోటరీ కేంద్రంలో సోమవారం వినికిడి సాధన పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోటరీ అంటేనే సేవా కార్యక్రమాలతో పేరు పొందిందన్నారు. వికలాంగులకు జైపూర్ కాళ్ళను అందించడం, వినికిడి సమస్య ఉన్నవాళ్లకు పరికరాలు అందించడం అభినందనీయమన్నారు. గతంలోనూ అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నానని గుర్తు చేశారు. వినికిడి లోపం ఉన్నవారు, మొహమాటం పడకుండా పరికరాలను వాడాలని సూచించారు. ధన్ పాల్ లక్ష్మీబాయి విట్టల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో రెండు లక్షల విలువ గల వినికిడి పరికరాలను అందజేయడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలకు తనవంతు సహకారం ఉంటుందని పేర్కొన్నారు. మొత్తం



18 మందికి వినికిడి సాధన పరికరాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్పొరేటర్లు జగదీష్ కులకర్ణి, దాంపల్లి జ్యోతి మురళి, బంటు ప్రీతి ప్రవీణ్, రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్షుడు శ్యాం అగర్వాల్, కార్యదర్శి గోవింద్ జవహర్, కోశాధికారి జుగల్ జాజు, రోటరీ ట్రస్ట్ చైర్మన్ ఆకుల అశోక్ క్లబ్ డైరెక్టర్ రాజ్కుమార్ సుబేదార్, కార్యనిర్వాహణాధికారి డాక్టర్ హరీష్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కృషితో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ




**మధిర, ఏప్రిల్ 13 (నినాదం):**

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక కృషి, నిరంతర శ్రద్ధ ఫలితంగా మధిర పట్టణం మరియు మండలానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు సోమవారం ఉదయం మధిర మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయము నందు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మధిర పట్టణం, మండల లబ్ధిదారులు పాల్గొని తమకు అందిన ఆర్థిక సహాయం పై ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, తమకు కష్ట కాలంలో ప్రభుత్వం అందించిన ఈ సహాయం ఎంతో ఉపయుక్తంగా ఉందని పేర్కొన్నారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ, ప్రతి అర్హుడికి సహాయం అందేలా కృషి చేస్తున్న భట్టి విక్రమార్క సేవలు అభినందనీయం అని, స్థానిక నాయకులు, ప్రజలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, మండల కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్, బీసీ సెల్ అధ్యక్షుడు బిట్ర ఉద్దండయ్య, పట్టణ కాంగ్రెస్ నాయకులు కోట డేవిడ్, నాగబోయిన రామారావు, సువర్ణ కంటి రామకృష్ణ, మైలవరపు చక్రి, దూదేకుల జానీ, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ఫలితాల్లో అల్ఫోర్స్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

## నిజామాబాద్ జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్న అల్ఫోర్స్




**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 13 (నినాదం) :**

ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలలో అల్ఫోర్స్ జూనియర్ కళాశాలలకు చెందిన విద్యార్థులు వివిధ విభాగాల్లో తెలంగాణ రాష్ట్రస్థాయి అత్యుత్తమ మార్కులను సాధించడం చాలా గొప్ప విషయమని, స్ఫూర్తిదాయకమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ లో గల అల్ఫోర్స్ బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. సీనియర్ ఇంటర్మీడియట్ ఎంపీసీ విభాగంలో వై.శ్రీనిత్య 996 రాష్ట్రంలో అత్యున్నత స్థానంలో నిలిచారు.జూనియర్ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను డి వినిష 469 జి. అక్షర 469 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానములో నిలవడం స్ఫూర్తిదాయకమన్నారు. 61 మంది విద్యార్థులు 468 అపై మార్కులు, 176 మంది విద్యార్థులు 467 ఆపై మార్కులు సాధించి అల్ఫోర్స్ ఖ్యాతిని దశదిశలా చాటారు. బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను ఎస్. జాగృతి 439, ఏ. హస్విత 439, ఖాన్సాలలియా 439, ఎంఈసీ విభాగంలో 500 మార్కులకు గాను ఎం. ప్రంజల్ పాండే 448 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో బైపీసీ మొదటి సంవత్సరం విభాగంలో కే.రిషిత & ఎస్.కారుణ్య 435 , గ్రీష్మ – 432, కె.వరలక్ష్మి –428, ఎంపిసి విభాగంలో డి. పూజ & జి. రాజేశ్వరి – 468, ఎం.స్మిత, కే.గంగోత్రి, జి యక్షిత్–467, కే.మనీషా, బి. మనోజ్ఞ–466, కే. సూర్య–465, ఎంఇసి విభాగంలో ప్రజ్ఞల్ 448 మార్కులు సాధించారు.ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీ వై.శ్రీనిత్య – 996, ఎం .విరేష్ని–991, కే సోనాలిక & ఎం అస్మిత– 990 మార్కులతో జిల్లా స్థాయిలో, రాష్ట్రస్థాయి అత్యుత్తమైన మార్కులు సాధించడం చాలా గొప్ప విశేషమన్నారు. ఇంటర్ ఫలితాలలో అద్భుత మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహం అందించిన తల్లిదండ్రులకు అహర్నిశలూ కృషి చేసిన సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రజా పాలన -ప్రగతి ప్రణాళికలో రోడ్డు భద్రత గ్రామసభ

**ఆర్మూర్, ఏప్రిల్ 13 (నినాదం):**




రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన –ప్రగతి ప్రణాళిక లో భాగంగా నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్పల్లి మండల కేంద్రంలో కమ్మర్పల్లి మండల ఎస్సై, జి. అనిల్ రెడ్డిఆధ్వర్యంలో కమ్మరపల్లి గ్రామంలో సోమవారం రోడ్డు భద్రత గ్రామసభనునిర్వహించారు. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ప్రభుత్వం జారీ చేసిన, షెడ్యూల్ ప్రకారం రోడ్డు భద్రత కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎస్సై,అనిల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ స్థాయి రోడ్డు భద్రత కమిటీ ఏర్పాటును స్థానిక గ్రామ సర్పంచ్ అధ్యక్షతన 'గ్రామ స్థాయి రోడ్డు భద్రత కమిటీ'ని అధికారికంగా ఏర్పాటు చేశామన్నారు. ఈ కమిటీలో రిటైర్డ్ ఉపాధ్యాయులు, వైద్యులు, అంగన్‌వాడీ,ఆశా కార్యకర్తలు, ప్రభుత్వ ఉద్యోగులు, యువజన సంఘాల ప్రతినిధులను, సభ్యులుగా నియమించమన్నారు. ఎంపికైన కమిటీ సభ్యులందరితో ఎస్.ఐ. అనిల్ రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తామని, ఇతరులకు అవగాహన కల్పిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. రోడ్ల పక్కన ఉన్న ఉపయోగించని,బహిరంగ బావులను పూడ్చివేయడం,/మూసివేయడం, వాహనదారులకు ఆటంకంగా ఉన్న రోడ్డు ప్రక్కన గల పొదల తొలగింపు వంటి పనులను తక్షణమే చేపట్టాలని నిర్ణయించారు. రోడ్డు భద్రతపై నిరంతరం అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేసి, ప్రజలను భాగస్వాములను చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా ఎస్.ఐ. మాట్లాడుతూ,ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, గ్రామ స్థాయిలో ఈ కమిటీలు చురుగ్గా పని చేయడం వల్ల రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఇతర శాఖల అధికారులు, గ్రామస్తులు, యువత, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పదో తరగతి పరీక్షలు...!

## 99.80 శాతం హాజరు నమోదు మేలో ఫలితాలు విడుదల.. నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్

**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 13 (నినాదం)**




విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారంతో జిల్లాలో ప్రశాంతంగా ముగిశాయని జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) ఏ. రమేష్ కుమార్ తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారని ఆయన తెలిపారు జిల్లాలో మొత్తం 10,658 మంది విద్యార్థులు పరీక్షలకు నమోదు చేసుకోగా, అందులో 10,637 మంది హాజరయ్యారు. కేవలం 21 మంది విద్యార్థులు మాత్రమే గైర్హాజరయ్యారని, దీంతో 99.80 శాతం హాజరు నమోదైందని డీఈఓ పేర్కొన్నారు. ఈ స్థాయి హాజరు శాతం జిల్లా విద్యార్థుల పట్టుదల, తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల కృషిని ప్రతిబింబిస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 60 పరీక్షా కేంద్రాల్లో ఈ పరీక్షలను నిర్వహించారు. పరీక్షల సమయంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన సదుపాయాలు కల్పించినట్లు అధికారులు తెలిపారు. విద్యార్థుల భద్రత, ప్రశాంత వాతావరణం కోసం పోలీస్ శాఖ సహకారంతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. మార్చి 14 నుంచి ఏప్రిల్ 13 వరకు కొనసాగిన ఈ పరీక్షలు సజావుగా పూర్తయ్యాయి. చివరి రోజైన సోమవారం నిర్వహించిన సోషల్ స్టడీస్ పరీక్షతో పదో తరగతి పరీక్షలు ముగిశాయి. పరీక్షలు పూర్తికాగానే విద్యార్థులు ఆనందంతో కేరింతలు కొడుతూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. కొంతమంది విద్యార్థులు తమ స్నేహితులతో కలిసి ఫోటోలు దిగుతూ ఈ క్షణాలను గుర్తుండిపోయేలా చేసుకున్నారు. పరీక్షల నిర్వహణలో భాగస్వామ్యమైన సిబ్బందికి డీఈఓ కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయడానికి సహకరించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు కూడా అభినందనలు తెలిపారు. ఇక పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాలను మే నెలలో విడుదల కానున్నట్లు డిఇఓ వెల్లడించారు. ఫలితాల విడుదల అనంతరం ఉన్నత విద్యలో అడుగు పెట్టేందుకు విద్యార్థులు సన్నద్ధంగా ఉండాలని డిఇఓ తెలిపారు. లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న పదో తరగతి మూల్యాంకన కేంద్రాన్ని రాష్ట్ర అధికారులు తనిఖీ చేసినట్లు డీఈవో తెలిపారు.

# అంబేడ్కర్ ఆశయాలకు పట్టం కట్టాలి !

సంపాదకీయం

అంబేద్కర్ మహాశయుడు ఈ దేశం గురించి గొప్పగా కలలు కన్నారు. తన దేశాన్ని ఉన్నతంగా చూడాలను కున్నారు. అస్ప శ్యతను పూర్తిగా నిర్మూలించడంతో పాటు, అందరికీ విద్య దక్కాలన్న ఆశయం ఆయనది. న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్. అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ.. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్. దేశంలో అన్ని మతాలు, తెగలు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన కులాలు తదితర వర్గాలకు సమ న్యాయం జరిగేలా, వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు, సర్వసత్తాక సౌర్వభౌమాధి కారాన్ని దక్కించుకొనేందుకు వీలుగా అంబేద్కర్ రాజ్యంగాన్ని రూపొందించారు. వివిధ రకాల భాషలు, ఆచారాలు, మతాలూ ఉన్నటువంటి ఈ దేశంలో ఆయన ముందు చూపుతో రాసిన రాజ్యాంగం అనుసరించి ఇప్పుడు మన దేశం నడుస్తుంది అంటే ఆయన గొప్పతనం ఏంటో అర్థం అవుతుంది. ఆయన కేవలం దళితుల కోసమో లేక వాళ్ళ రిజర్వేషన్ ల కోసమో మాత్రమే క షి చేయలేదు. ఆడవాళ్ళకి మగవాళ్ళకి సమానమైన జీతాలు ఉండాలని, ఆడవాళ్ళకి ప్రెగ్నెన్సీ టైం లో లీవ్స్ ఇవ్వాలని, పని గంటల సమయాన్ని 12 నుండి 8 గంటలు చేయాలనీ, స్త్రీలకూ ఆస్తి హక్కు ఇవ్వాలని ఇలా ఎన్నో అంశాలలో ఈయన క షి చేసారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని యావత్ భారతావని ఆయన ఆశయాలపై ఇప్పటికైనా అధ్యయనం చేయాలి. ఎంతసేపు అంబేద్కర్ పేరు చెప్పి విగ్రహాలు పెట్టడం, సభలు పెట్టడం కాదు. ఆయన దేశానికి అందించిన విలువైన సూచనలు పాటించలి. ఆయన కోరుకున్న సమాజం కోసం పాలకులు ఆలోచన చేయాలి. అందుకు నడుం బిగించాలి. జయంతి సభల్లో ఉపన్యాసాలు ఇవ్వడం మానాలి. ఒకానొక సమయంలో అంటరానితనం పేరు తో అట్టడుగు వర్గాల ప్రజల పరిస్థితి ఏవిధంగా ఉండేదన్నది ఆయన జీవితమే పెద్ద ఉదాహరణ. అప్పటి వరకు మూగ బోయిన అణగారిన ప్రజలకు గొంతుకయ్యాడు. అయితే కొందరు రాజకీయంగా ఆయనను ఎదగకుండా చేశారు. స్వాతంత్ర్యం రాగానే నెహ్రూ బదులు అండేబ్కర్‌ను ప్రధానిని చేసివుంటే మనదేశ రాత మరోలా ఉండేది. కానీ నెహ్రూ, గాంధీల కుట్రలకు ఆయన బలయ్యారు. భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఆర్థిక నిపుణుడు, దళితో ద్ధారకుడు, మహా మేధావి, బహుముఖ ప్రజ్ఞాశాలి, ఇలా ఆయన గురించి ఎంత చెప్పినా తక్కువే. అందుకే నేమో ఆయనను ఆనాటి నేతలు దూరం పెట్టారు. ఈనాటి నేతలు విగ్రహాలు పెట్టి, కేవలం చెక్క భజనలు చేస్తున్నారు. కానీ ఆయన స్వప్నించిన భారతాన్ని ఆవిష్క□తం చేసే ప్రయత్నాలు చేయడం లేదు. 1891 వ సంవత్సరం ఏప్రిల్ 14 వ తేదీన రాంజీ మాలోజి సక్పాల్ ,భీమాబాయ్ దంపతులకు మధ్యప్రదేశ్ లోని మావ్ గ్రామంలో మహర్ కులంలో అంబేద్కర్ జన్మించారు. అప్పట్లో ఈ కులం వారిని అంటరానివారిగా పరిగణించేవారు. దళితుడు అనే కారణంతో ఈయన చిన్న వయసు నుండే ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారు. చిన్నప్పుడు వాళ్ళ అన్నయ్యతో కలిసి వేరే ఊరుకి నడిచి వెళ్తుంటే బాగా దాహం వేయడంతో దగ్గరలో ఉన్న ఒక ఇంటికి వెళ్లి తాగడానికి నీటిని అడిగితే అంబేద్కర్ మహర్ కులానికి చెందిన వారు అని తెలిసి నీళ్లు ఇవ్వకపోగా, పక్కనే ఉన్న మురికి గుంటలో నీటిని తాగమని తిట్టి పంపించారు. ఇది ఒక ఉదాహరణ మాత్రమే. ఇలాంటి అనేక అవమానాలను అంబేద్కర్ ఎదుర్కొన్నారు. అందుకే ఇలాంటి వ్యవస్తను నిరసించాడు. అలాగని మిగతా కులాల వారిని ఏనాడూ ఆయన ఈసడించుకోలేదు. ఇది వ్యవస్థాగతమైన లోపంగా గుర్తించారు. తన ఆలోచనలను రాజ్యాంగ రచనలో చూపారు. భారత దేశం ఉన్నతంగా ఉండాని కోరుకున్నాడు. దేశ విభజనను తీవ్రంగా వ్యతిరేకించారు. ఇదే విషయాన్ని నిర్మొహమాటంగా చెప్పారు. కానీ వారెవ్వరూ అంబేద్కర్‌ను లెక్కచేయలేదంటే, ఆయన పట్ల వారికి గల ప్రేమానురాగాలు ఏపాటివో వేరుగా చెప్పాల్సిన పనిలేదు. అమెరికాలో మొదటి సారిగా అంబేద్కర్ స్వేచ్ఛ అంటే ఏంటో చూసారు. అప్పుడు భారత దేశంలో ఉన్నట్టుగా కుల, జాతి వివక్షత లేదు. అందరికి సమానమైన గౌరవం, అవకాశాలు దక్కేవి. 1917 లో అంబేద్కర్ వెనక్కి వచ్చి ఒప్పందం ప్రకారం బరోడా సంస్థానంలో రక్షణశాఖలో ఉద్యోగంలో చేరారు.క్కడ ఆయనకి ఒక గొప్ప అధికారిగా ఉద్యోగం దక్కింది కానీ ఈయన నిమ్న కులస్తుడు కావడంతో ఆయన కింద ఉండే ఉద్యోగులు కూడా ఆయనని గౌరవించే వారు కాదు. ఏదైనా ఒక ఫైల్ ఇవ్వాలంటే దూరం నుండే ఆయన టేబుల్ మీదకు విసిరేసేవారు. చదవాలన్న, పని చేయాలన్న, ఉండడానికి ఇల్లు కావాలన్నా, చివరికి నీళ్లు తాగాలన్న కూడా కులం అడ్డు వచ్చేది. ఉద్యోగం చేసుకుంటూనే 1927 నుండి అంటరానితనానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేయడం మొదలు పెట్టాడు. ఇలా మహద్ లో దళితుల మహా సభని ఏర్పాటు చేసారు. దేశంలో నలుమూలల నుండి కొన్ని వేల మంది దళితులు ఆ సభకు హాజరయ్యారు. అప్పటివరకు దళితులు మహద్ లోని చెరువులో నీటిని తాగడానికి అనుమతి ఉండేది కాదు. కానీ అంబేద్కర్ ఆ సభలో దానికి వ్యతిరేకంగా పోరాడి ఆ చెరువులో నీటిని తాగడానికి అనుమతి వచ్చేలా చేసారు. కొల్హపూర్ మహారాజ్ సాహు మహరాజ్ అస్ప శ్యత , అంటరానితనాన్ని నివారించడానికి క□షి చేస్తున్నారు అని తెలుసుకుని ఆయన సహకారంతో మూగ వాళ్ళకి నాయకుడు అనే అర్థం వచ్చేలా 'మూక్ నాయక' అనే పత్రికను అలాగే బహిష్కు త్ భారత్, జనతా , ప్రబుద్ధ భారత్ అనే పత్రికలూ నడిపారు. ళితులకు బడులలోకి, గుడులలోకి వెళ్ళడానికి అనుమతి పొందేలా ఉద్యమాలు చేపట్టి విజయం సాధించారు. ఆయన అంత స్థాయికి ఎదిగారు అంటే కారణం చదువు. కాబట్టే ఆయన అందరికి చదువు అందాలని క షి చేసారు. ఆయితే సంపద కోసమో, అధికారం కోసమో పోరాటం చేయలేదు అట్టడుగు వర్గాల స్వేచ్ఛ కోసం ఆయన పోరాడేవారు. శోధించు, సవి కరించు, పోరాడు అనే సిద్దాంతంతో బడుగు బలహీన వర్గాల అభివ ద్ధి కోసం, కులమాత బేధాలు లేని సమాజం కోసం క□షి చేసేవారు.స్వాతంత్రం వచ్చిన తరువాత అంబేద్కర్ కి కేంద్ర మండలిలో మొట్ట మొదటి న్యాయశాఖ మంత్రి గా పదవి వచ్చింది. అంతేకాదు భారత దేశపు రాజ్యాంగాన్ని రాసే అవకాశం దక్కింది. అయితే రాజ్యాంగం రచించడానికి నియమించిన సభ్యులలో ఒకరు రాజీనామా చేయడం, మరొకరు మరణించడం, కొంతమంది అమెరికాలో ఉండిపోవడం, మరికొంతమంది రాష్ట్ర రాజకీయాలలో నిమగ్నులవడం ఇలా రకరకాల కారణాల వలన భారత రాజ్యాంగం రచించే బాధ్యతంతా అంబేద్కర్ వి ద పడింది. దాంతో ఆయన రాత్రీపగలు అనే తేడా లేకుండా నిరంతరం రాజ్యాంగ రచనలోని ఉండేవారు. తరువాత కొద్ది రోజులకి అనారోగ్యం కారణంగా 1956 డిసెంబర్ 6 వ తేదీన అంబేద్కర్ మరణించారు. ఆయన మరణించినగాని ఆయన క□షి ఇప్పటికీ ఎంతో మంది జీవితాలలో వెలుగుని నింపుతుంది. ఒకవేళ ఆయన పూనికుని ఉండకపోతే ఈనాటికి బడుగు బలహీన వర్గాల జీవితాలు ఇంకా అలాగే ఉండిపోయే వేమో.










# పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధమేఘాలు



## ఇరాన్‌పై దాడికి ట్రంప్, ఇజ్రాయిల్ సమాలోచనలు

## ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న ఆందోళన

**వాషింగ్టన్, (నినాదం):**

అమెరికా`ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలమవడంతో పశ్చిమాసియా మళ్లీ నివురుగప్పిన నిప్పులా మారింది. ఏ క్షణాన ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. మరోవైపు, ఇరాన్‌పై మళ్లీ దాడులు ప్రారంభించేందుకు అమెరికా, ఇజ్రాయెల్ సిద్ధమవుతున్నట్లు వార్తలు రావడం ఆందోళన కలిగిస్తోంది. హర్మూజ్ జలసంధిని దిగ్బంధిస్తామని అమెరికా సెంట్రల్ కమాండ్ ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో పాటు ఇరాన్‌పై పరిమిత స్థాయిలో సైనిక దాడులను పునరుద్ధరించేలా అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్ సలహాదారులు ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు అంతర్జాతీయ వి□డియా కథనాలు వెల్లడించాయి. అయితే, ఈ దాడులకు ట్రంప్ అంగీకరిస్తారా? లేదా అనేదానిపై ఇంకా స్పష్టత లేదు. ఇరాన్ (ఎసజీని)ను నలువైపులా నిర్బంధించి, హర్మూజ్ జలసంధిపై నియంత్రణ తెచ్చుకోవాలని ట్రంప్ భావిస్తున్నట్లు సమాచారం. మిత్ర దేశాలతో కలిసి ఈ మార్గంలో ప్రయాణించే నౌకలకు భద్రత కల్పించే అంశంపై అమెరికా అధ్యక్షుడు చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. అటు, ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ కూడా ఇరాన్‌పై దాడులు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఐడీఎఫ్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఇయాల్ జవి□ర్ తన సైన్యాన్ని ఆదేశించినట్లు ఇజ్రాయెల్ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఇరాన్‌పై దాడుల పునరుద్ధరణ విషయంలో ట్రంప్ నిర్ణయం కోసం ఇజ్రాయెల్ ఎదురుచూస్తున్నట్లు ఆ కథనాలు తెలిపాయి. అయితే, ఈలోగా టెహ్రాన్ తమపై దాడి చేస్తే మాత్రం ప్రతిస్పందన తీవ్రంగా ఉంటుందని ఐడీఎఫ్ హెచ్చరిస్తోంది. ఇదిలా ఉండగా.. యూఎస్`ఇరాన్ చర్చలు విఫలం కావడంతో పశ్చిమాసియాలో మరోసారి ఉద్రిక్తతలు చెలరేగాయి. ఇరాన్ పోర్టుల నుంచి నౌకలు హోర్ముజ్ వి దుగా రాకపోకలు సాగించకుండా నేటి సాయంత్రం 7.30 (భారత కాలమానం ప్రకారం) నిర్బంధం విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. దీంతో పాటు ఇరాన్‌పై యూఎస్, ఇజ్రాయెల్‌లు మళ్లీ దాడులు చేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్టు అంతర్జాతీయ వి డియాలో కథనాలు వెలువడ్డాయి.అణు కార్యక్రమాన్ని వదులుకునేలా ఇరాన్‌పై ఒత్తిడి తెచ్చేందుకు ఇజ్రాయెల్ దాడులను ప్లాన్ చేస్తున్నట్టు మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఆర్మీ సిద్ధంగా ఉండాలని ఇప్పటికే ఇజ్రాయెల్ రక్షణ దళం చీఫ్ లెప్టినెంట్ జనరల్ జవి□ర్ ఆదేశించారు. మరోవైపు, ఇరాన్‌పై పరిమిత స్థాయిలో దాడులు చేసేందుకు ట్రంప్, ఆయన సలహాదారులు యోచిస్తున్నట్టు తెలుస్తోంది. ఇరాన్‌ను అన్ని వైపుల నుంచి దిగ్బంధించి చర్చల్లో ప్రతిష్టంభనను తొలగించాలనేది యూఎస్ ప్రభుత్వం ఉద్దేశమని కథనాలు వెలువడ్డాయి. ఈ దిశగా నాటో దేశాలను కూడా రంగంలోకి దింపేందుకు అమెరికా



ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే హోర్ముజ్ వి□దుగా నౌకల రాకపోకలను ఇరాన్ నిలిపివేసిన విషయం తెలిసిందే. హోర్ముజ్ జలాల్లోకి యూఎస్ యుద్ధ నౌకలు వస్తే దాడులు తప్పవని హెచ్చరించింది. చర్చలు విఫలం కావడానికి అమెరికానే కారణమని తేల్చి చెప్పింది. యూఎస్ పెట్టిన అసమంజసమైన డిమాండ్స్ కారణంగానే చర్చల్లో పీటముడి పడిందని పేర్కొంది. అణు కార్యక్రమం వదులుకునే దిశగా ఇరాన్ నుంచి స్పష్టమైన హామీలు రాలేదని యూఎస్ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ పేర్కొన్నారు.

### హోర్ముజ్‌పై ట్రంప్ వ్యాఖ్యలు దిగ్బంధిస్తే తీవ్ర పరిణామాలు ఘాటుగా హెచ్చరికలుచేసిన ఇరాన్

టెహ్రాన్ :

హోర్ముజ్‌ను దిగ్బంధిస్తామన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక లపై ఇరాన్ మరోసారి ఘాటుగా స్పందించింది. హోర్ముజ్ ఇప్పటికీ తమ నియంత్రణలోనే ఉందని పేర్కొంది. శత్రువులు ఏ చిన్న పొరపాటు చేసినా ప్రమాదం తప్పదని హెచ్చరించింది. అంతకుముందు ఇరాన్ సైనిక దళం (ఐఆర్‌జీసీ) కూడా ట్రంప్‌కు గట్టి వార్నింగ్ ఇచ్చిన విషయం తెలిసిందే. హోర్ముజ్ వైపు వచ్చే యుద్ధ నౌకలపై దాడి చేస్తామని హెచ్చరించింది. పౌర నౌకల రాకపోకలకు మాత్రం ఎలాంటి ఇబ్బందీ ఉండదని భరోసా ఇచ్చింది. యుద్ధ నౌకలు వస్తే మాత్రం కాల్పుల విరమణను ఉల్లంఘించినట్టేనని స్పష్టం చేసింది. ఇక యూఎస్‌తో చర్చలు విఫలం కావడంపై ఇరాన్ మంత్రి అరాగ్చీ ఎక్స్ వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. 47 ఏళ్ల తరువాత జరిగిన అత్యున్నత స్థాయి చర్చలకు తాము సదుద్దేశంతో వెళ్లామని చెప్పారు. ఒప్పందం అంగుళం దూరంలో ఉండగా యూఎస్ తన లక్ష్యాలను, ఉద్దేశాలను మార్చుకుందని ఆరోపించారు. మునుపటి అనుభవాల నుంచి ఎలాంటి గుణపాఠాలను అమెరికా నేర్చుకోలేదని అన్నారు. మంచి భావాలుంటే చివరకు మంచే జరుగుతుందని అన్నారు. మనసులో శత్రుత్వం ఉంటే తుదకు అదే మిగులుతుందని ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. సోమవారం హోర్ముజ్‌లో నౌకల ట్రాఫిక్ స్తంభించిపోయిందని లాయిడ్స్ లిస్ట్ ఇంటెలిజెన్స్ అనే మారిటైమ్ సంస్థ తాజాగా పేర్కొంది. హోర్ముజ్‌ను దిగ్బంధిస్తామన్న ట్రంప్ ప్రకటన తరువాత నౌకల రాకపోకలు నిలిచిపోయాయని పేర్కొంది. ఎలాంటి ఒప్పందం లేకుండా ఇరాన్‌తో చర్చలు ముగియడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి స్పందించారు. గతంలో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం మాత్రం కొనసాగుతోందని అన్నారు. ఇరాన్ మళ్లీ చర్చలకు వస్తుందా? రాదా? అనేది తనకు ఇక అనవసరమని కూడా చెప్పారు. ఇప్పటికే ఇరాన్ పరిస్థితి దగజారిందని, మిలిటరీ ధ్వంసమైపోయిందని చెప్పారు. శాంతి చర్చలు విఫలమవడానికి అమెరికానే కారణమని ఇరాన్ ఆరోపించింది. యుద్ధాన్ని ముగించేందుకు అమెరికాతో ఇరాన్ చిత్తశుద్ధితో సంప్రదింపులు చేసింది. కానీ, ఇస్లామాబాద్ ఒప్పందానికి కొన్ని అంగుళాల దూరంలోనే చర్చలు కుప్పకూలాయి. అతివాద భావజాలం, లక్ష్యాలు మారడం, నిర్బంధం వంటివి మాకు ఎదురయ్యాయి. మంచి చేస్తే మంచి జరుగుతుంది. చెడు చేయాలని చూస్తే శత్రుత్వమే మిగులుతుందని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చి పోస్ట్ చేశారు.

### అమెరికా ట్యాంక్ విమానానికి తూట్లు భారీగా నష్టం కలిగించిన ఇరాన్

లండన్ :

ఎంతో శక్తిమంతమైన, అధునాతనమైన అమెరికా యుద్ధ విమానాలకు పశ్చిమాసియాలో గట్టి ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. అమెరికా ఎంతో గొప్పగా చెప్పుకునే వైమానిక దళానికి ఇరాన్ యుద్ధంలో భారీ నష్టం సంభవించింది. పలు యుద్ధ విమానాలు ధ్వంసమయ్యాయి. వాటిల్లో కేసీ`135ఆర్ ట్యాంకర్ విమానం కూడా ఒకటి.తాజాగా ఓ కేసీ`135ఆర్ ట్యాంకర్ విమానం యూకేలోని ఆరఏఎఫ్ మిడ్లెన్ హాల్ ఎయిర్‌బేస్‌లో ల్యాండ్ అయింది. ఆ విమానానికి చాలా తూట్లు పడ్డాయి. విమానం పై భాగంలో మరమ్మత్తులు చేసిన గుర్తులు కూడా కనిపించాయి. యూకే ఏవియేషన్ ఫొటోగ్రాఫర్ ఆండ్రూ మెక్‌కెల్వీ ఈ వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. గత నెలలో సౌదీ అరేబియాలోని అమెరికా వైమానిక స్థావరంపై ఇరాన్ క్షిపణి దాడులకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఆ దాడుల్లో ఐదు కేసీ`135ఆర్ ట్యాంకర్ విమానాలు దెబ్బతిన్నాయి. తాజాగా యూకేలో ల్యాండ్ అయిన విమానం ఆ అయిదింటిలో ఒకటి అయి ఉండొచ్చని తెలుస్తోంది.

### క్రూడాయిల్ బ్యారెల్ ధర 103 డాలర్లకు చేరిక భారీ నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు

న్యూఢిల్లీ :

పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు మొదలు కావడంతో ముడి చమురు ధరలు భగ్గుమన్నాయి. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 103 డాలర్లకు చేరుకుంది. హోర్ముజ్‌ను దిగ్బంధిస్తామని ట్రంప్ ప్రకటించడం మరింత ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్లు డీలాపడ్డాయి. మరోవైపు డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మరింత పతనమైంది. ఇన్ని వ్యతిరేకతల నేపథ్యంలో సోమవారం సూచీలు నష్టాలతో ప్రారంభమయ్యాయి. నష్టాలతోనే రోజును ముగించాయి. గత సెషన్ ముగింపు (76,794)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం దాదాపు 1600 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ రోజంతా నష్టాల్లోనే కదలాడింది. అయితే ఉదయం భారీ నష్టాలను చవిచూసిన సూచీలు మధ్యాహ్నం తర్వాత కాస్త కోలుకున్నాయి. చివరకు సెన్సెక్స్ 702 పాయింట్ల నష్టంతో 76,847 వద్ద రోజును ముగించింది. మరోవైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 207 పాయింట్ల నష్టంతో 23,842 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్, నిఫ్టీలో జేఎస్‌డబ్ల్యూ ఎనర్జీ, ఎమ్‌సీఎక్స్ ఇండియా, వోల్టాస్, సోలార్ ఇండస్ట్రీస్, అదానీ పవర్ మొదలైన షేర్లు లాభాలు ఆర్జించాయి. ఐచర్ మోటార్స్, చోలా ఇన్వెస్ట్‌మెంట్, మారుతీ సుజుకీ, నిప్పాన్, ఏపీఎల్ ఆపోలో మొదలైన షేర్లు నష్టాలు మూటగట్టుకున్నాయి. బ్యాంక్ నిఫ్టీ 307 పాయింట్లు నష్టపోయింది. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 330 పాయింట్లు కోల్పోయింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 93.38గా ఉంది.

# అల్టిమేట్ రెబెల్.. అణచివేతపై విజ్ఞాన యుద్ధం!



వేల ఏళ్ల సామాజిక అణచివేతను, వ్యవస్థీకృత అసమానతలను కేవలం తన మేధోశక్తితో సవాలు చేసిన అజేయ యోధుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్. 1891 ఏప్రిల్ 14న జన్మించిన ఆయన, అంటరానితనం అనే సామాజిక వ్యాధికి వ్యతిరేకంగా ఎక్కుపెట్టిన శక్తివంతమైన బాణం. కేవలం తిరుగుబాటు అంటే విధ్వంసం కాదని, అది విజ్ఞానంతో కూడిన పునర్నిర్మాణం అని ఆయన నిరూపించారు. 1927 మార్చి 20న జరిగిన మహద్ సత్యాగ్రహం ద్వారా నీటిపై హక్కు కోసం ఆయన చేసిన పోరాటం, భారత చరిత్రలో ఒక మైలురాయి. కేవలం ఒక వర్గం కోసం కాకుండా, మానవ హక్కుల కోసం ఆయన చేసిన గర్జన అప్పటి బ్రిటిష్ పాలకులను సైతం ఆలోచింపజేసింది.

**ప్రపంచ వేదికపై ప్రతిధ్వనించిన మేధస్సు**

1916లో కొలంబియా విశ్వవిద్యాలయంలో ఆయన సమర్పించిన పరిశోధనా పత్రం, కుల వ్యవస్థపై శాస్త్రీయ విశ్లేషణకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చింది. అమెరికా, ఐరోపా దేశాల్లో సామాజిక సమానత్వం కోసం జరుగుతున్న ఉద్యమాలకు ఇది ఒక ఆలోచనా దిశను చూపిందని అనేక అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. 1930–32 మధ్య లండన్‌లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశాల్లో అంబేద్కర్ వాదనలు, బ్రిటిష్ పాలకులను మాత్రమే కాదు, భారతీయ రాజకీయ నాయకత్వాన్ని కూడా సమానత్వంపై పునరాలోచన చేయించాయి. 1932లో పూణా ఒప్పందం ద్వారా రాజకీయ ప్రతినిధిత్వం అంశంపై వచ్చిన మార్పులు, ఆయన చర్చా నైపుణ్యానికి నిదర్శనం.

**పవిత్ర గ్రంథం వెనుక ఉన్న అపర మేధావి**

భారతదేశం విభిన్న సంస్కృతులు, వేల సంఖ్యలో మతాలు, అంతులేని భిన్నత్వంతో కూడిన ఉపఖండం. ఇంతటి వైవిధ్యం ఉన్న దేశంలో అందరికీ ఆమోదయోగ్యమైన, సమానమైన చట్టాన్ని నిర్మించడం అనేది ఒక హిమాలయ సదృశ్యమైన సవాలు. రాజ్యాంగ పరిషత్ ముసాయిదా కమిటీ అధ్యక్షుడిగా అంబేద్కర్, 1949 నవంబర్ 26న దేశానికి అంకితం చేసిన రాజ్యాంగం నేటికీ మన ప్రజాస్వామ్యానికి వెన్నెముకలా నిలుస్తోంది. ఆర్టికల్ 14 ద్వారా చట్టం ముందు అందరూ సమానమేనని చాటుతూనే, ఆర్టికల్ 17 ద్వారా వేల ఏళ్ల అస్పృశ్యత అంధకారానికి చట్టబద్ధమైన మరణ శాసనం రాశారు. భారతీయ మహిళలకు ఆస్తి హక్కు, సమాన హోదా కల్పించే హిందూ కోడ్ బిల్లు కోసం ఆయన తన కేంద్ర మంత్రి పదవినే తృణప్రాయంగా త్యాగం చేయడం, ఆయన నైతిక విలువలకు, స్త్రీ స్వేచ్ఛ పట్ల ఆయనకున్న అచంచల నిబద్ధతకు నిలువెత్తు సాక్ష్యం.

**యుద్ధం తర్వాత సరికొత్త రాజ్యాంగాలు**

రెండో ప్రపంచ యుద్ధం (1939–1945) మిగిల్చిన విధ్వంసం తర్వాత ప్రపంచవ్యాప్తంగా నూతన రాజ్యాల పునర్నిర్మాణ పర్వం మొదలైంది. ఈ క్రమంలోనే 1947లో జపాన్ తన కొత్త రాజ్యాంగాన్ని అమల్లోకి తెచ్చుకోగా, 1949లో జర్మనీ తన ప్రజాస్వామ్య పునాదుల కోసం 'బేసిక్ లా'ను స్వీకరించింది. సరిగ్గా ఇదే చారిత్రక నేపథ్యంలో, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేతృత్వంలో భారత రాజ్యాంగ రచన సాగింది. ఆయన మేధస్సు కేవలం చట్టానికే పరిమితం కాలేదు. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకైన కరెన్సీ నిర్వహణ, బ్యాంకింగ్ వ్యవస్థపై ఆయనకున్న లోతైన అవగాహన అప్పటి 'హిల్టన్ యంగ్ కమిషన్'ను ఎంతగానో ప్రభావితం చేసింది. భారత జలవనరుల నిర్వహణలో భాగంగా 'సెంట్రల్ వాటర్ కమిషన్' ఏర్పాటుకు ఆయనే పునాది వేశారు. మరోవైపు, కార్మికుల పని గంటలను 12 నుండి 8 గంటలకు తగ్గించడం ద్వారా శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా ఆయన తెచ్చిన సంస్కరణలు నేటికీ పారిశ్రామిక రంగంలో ప్రామాణికంగా నిలుస్తున్నాయి.

**తిరుగుబాటు అంటే అవగాహనతో కూడిన మార్పు**

జాతీయ నేర గణాంకాల సంస్థ నివేదికలు చూపుతున్నట్లుగా, సామాజిక అసమానతల అవశేషాలు ఇంకా పూర్తిగా అంతరించిపోలేదు. అయితే, రాజ్యాంగం అందించిన హక్కులు, న్యాయ వ్యవస్థలోని రక్షణలు, విద్యా అవకాశాల విస్తరణ ఇవన్నీ అంబేద్కర్ ఆలోచనల ప్రత్యక్ష ఫలితాలు. వ్యవస్థలను ధ్వంసం చేయడం కాదు, వాటిని సరిదిద్దడం.. అదే అంబేద్కర్ మార్గం. చట్టబద్ధత, నైతికత, విజ్ఞానం ఈ మూడు ఆయుధాలతో చేసిన పోరాటం యుగాలను దాటే శక్తి కలిగింది. నేటి భారతం ఎదుగుతున్న ప్రతి అడుగులోనూ ఆయన మేధస్సు ప్రతిధ్వనిస్తుంది. తిరుగుబాటు అంటే అల్లర్లు కాదు, అది అవగాహనతో కూడిన మార్పు. అదే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చూపిన శాశ్వత సత్యం.



**ఫిరోజ్ ఖాన్,**
**సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్**
**9640466464**

# మత మార్పిడి జరిగితే 5 ఏళ్లు జైలు శిక్ష

### డిప్యూటీ స్పీకర్ రఘురామక్రుష్ణంరాజు హెచ్చరిక

భీమవరం :మత మార్పిడి జరిగితే 5 ఏళ్లు జైలు శిక్ష తప్పదని ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామక ష్ణంరాజు హెచ్చరించారు. కొంతమంది మతమార్పిడి విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని రఘురామక□ష్ణంరాజు అన్నారు. సోమవారం మత మార్పిళ్లపై రఘురామ మీడియాతో మాట్లాడుతూ.. 'సుప్రీంకోర్టు క్లియర్‌గా చెప్పింది.. ఆర్టికల్ 25 మతం మారే స్వేచ్ఛ ఇచ్చింది. మతతత్వాన్ని మార్చే అధికారం రాజ్యాంగానికి లేదు. దయచేసి హిందూ దళిత సోదరులను మోసం చేయకండి. క్రిస్టియన్‌లకు ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టే హక్కు లేదని అన్నారు. గత నెలలో పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడు లోని పెదపేటలో శిథిలావస్థకు చేరిన రామాలయంలో శ్రీరామనవమి పూజలు నిర్వహించేందుకు వెళ్లిన రఘురామక□ష్ణరాజుతో పాటు జనసేన నాయకులపైనా కత్తులు, మేకులతో ఆందోళనకారులు దాడి చేశారు. దళితుల ముసుగులో క్రై□స్తవులు తమపై దాడికి దిగారని రఘురామ ఆరోపించారు. అన్య మతస్థులు అనుమతిస్తేనే గానీ శ్రీరాముడి దేవాలయానికి వెళ్లి దండ వేయలేని దుస్థితిలో ఉన్నామంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మార్చి 29వ తేదీన రఘురామక□ష్ణరాజు తన ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'ఆకివీడు పెదపేటలోని పురాతన రామాలయ పునర్నిర్మాణాన్ని ప్రముఖ హిందూ సంస్థల ఆధ్వర్యంలో.. ప్రముఖ స్థపతి డా. ఈమని శివనాగిరెడ్డి నేత□త్వంలో శిల్పకళ, వాస్తు, ఆగమ శాస్త్రం ప్రకారం.. పూర్తిగా క□ష్ణ శిలతో అద్భుతంగా కనీసం 8 శతాబ్దాల పాటు చెక్కు చెదరని విధంగా త్వరలో నిర్మాణం చేపడతాము' అని రాసుకొచ్చారు. అయితే ఇలాంటి ఘటనలు సరికాదన్నారు. ఎవ్వరైనా దళితులుగా ఉంటూ మతం మారితే హక్కులు కోల్పోతారని అన్నారు.

# కమర్షియల్ ఎల్పీజీ అక్రమాలపై కఠిన చర్యలు

**సివిల్ సప్లైస్ శాఖ జీరో టాలరెన్స్ ప్రకటన**
**సరఫరా ఆలస్యాలపై తీవ్ర ఆగ్రహం: డిస్ట్రిబ్యూటర్లకు హెచ్చరిక**
**లైసెన్స్ రద్దుకు సైతం చర్యలు**




**హైదరాబాద్, ఏప్రిల్ 13, (నినాదం):** కమర్షియల్ ఎల్పీజీ సరఫరా మరియు పంపిణీ వ్యవస్థలో ఉన్న లోపాలను సరిచేసి, అక్రమాలను అరికట్టేందుకు సివిల్ సప్లైస్ శాఖ కఠిన వైఖరిని అవలంబించింది. ఈ మేరకు సివిల్ సప్లైస్ భవన్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశానికి సివిల్ సప్లైస్ కమిషనర్ ఎం. స్టీఫెన్ రవీంద్ర అధ్యక్షత వహించగా, పరిశ్రమల డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి సమన్వయం చేశారు. ఆయిల్ మార్కెటింగ్ సంస్థలు మరియు హోటల్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. సమీక్షలో డిపోల నుంచి కమర్షియల్ ఎల్పీజీ సరఫరా పెరిగినప్పటికీ, కొన్ని రంగాల్లో పంపిణీ ఆలస్యాలు కొనసాగుతున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో సరఫరా వ్యవస్థను దెబ్బతీసే అక్రమ చర్యలు జరుగుతున్నాయనే అనుమానాన్ని వ్యక్తం చేశారు.


మార్కెట్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని కమర్షియల్ ఎల్పీజీ కేటాయింపులో 70 శాతం భాగాన్ని సమానంగా పంపిణీ చేసేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యంగా ఫ్యాబ్రికేషన్ యూనిట్లు, ఫౌండ్రీల అవసరాలను పరిశీలించి, గత వినియోగం మరియు సగటు అమ్మకాల ఆధారంగా కేటాయింపులు నిర్ణయిస్తున్నట్లు పేర్కొన్నారు. అదనపు కేటాయింపులు లభించిన వెంటనే వాటిని మార్కెట్‌లో విడుదల చేసి డిమాండ్ తగ్గించే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కృత్రిమ కొరత సృష్టించే వారిపై జీరో టాలరెన్స్ విధానాన్ని ప్రకటించిన కమిషనర్, అధికారిక వ్యవస్థను పక్కనబెట్టి అక్రమ మార్గాల్లో సిలిండర్లు కొనుగోలు లేదా విక్రయాలు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

నిర్దేశిత ధరకు మించి వసూలు చేయడం, సరఫరాలో జాప్యం కలిగించడం వంటి చర్యలకు పాల్పడే డిస్ట్రిబ్యూటర్లపై లైసెన్స్ రద్దు వరకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు, వినియోగదారులను మోసం చేసే వారిపై సివిల్ సప్లైస్ మరియు పోలీస్ శాఖలు సంయుక్తంగా చర్యలు తీసుకుంటాయని తెలిపారు. ప్రస్తుత లాజిస్టిక్ మార్పులు, అమలు చర్యల దృష్ట్యా హోటల్ యాజమాన్యాలు, పరిశ్రమల ప్రతినిధులు, డిస్ట్రిబ్యూటర్లు పూర్తి సహకారం అందించాలని కమిషనర్ కోరారు. సరఫరా వ్యవస్థ పూర్తిగా స్థిరపడే వరకు అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.

## రోజూ ఇష్టమైన సంగీతం వింటే
# మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు

సాధారణంగా సంగీతం వినడం మనసుకు శాంతినిస్తుందని అందరికీ తెలిసిందే. కానీ కేవలం 24 నిమిషాల పాటు ప్రత్యేకంగా రూపొందించిన సంగీతాన్ని వినడం ద్వారా ఆందోళన (ఆంగ్జయిటీ)ను గణనీయంగా తగ్గించవచ్చని తాజా క్లినికల్ ట్రయల్ వెల్లడించింది. ఔషధాలు లేకుండానే ఒత్తిడిని నియంత్రించేందుకు ఇది సులభమైన మార్గమని పరిశోధకులు చెబుతున్నారు. కెనడాలోని టొరొంటో మెట్రోపాలిటన్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు నిర్వహించిన ఈ పరిశోధనలో, సంగీతాన్ని ఆడిటరీ బీట్ స్టిమ్యులేషన్ అనే పద్ధతితో కలిపి ఉపయోగించారు. ఇందులో ప్రతి చెవికి కొంచెం భిన్నమైన శబ్ద తరంగాలను వినిపించడం ద్వారా




మెదడు ఒక రిథమ్‌ను సృష్టిస్తుంది. ఈ రిథమ్ మెదడు తరంగాలను ప్రభావితం చేసి, విశ్రాంతి, ఏకాగ్రత లేదా నిద్రకు అనుకూలమైన స్థితిని కలిగిస్తుంది.

**24 నిమిషాలే ఎందుకు..?**
పరిశోధనలో భాగంగా పాల్గొన్న వారికి వివిధ సమయాల పాటు ప్రత్యేకంగా రూపొందించిన ఆడియోలను వినిపించారు. ఈ పరీక్షల్లో 24 నిమిషాల వినికిడి సమయం అత్యుత్తమ ఫలితాలను ఇచ్చిందని తేలింది. ఈ వ్యవధి తరువాత పాల్గొన్నవారు తాము మరింత ప్రశాంతంగా, ఒత్తిడి తగ్గినట్లుగా, భావోద్వేగంగా సమతుల్యంగా ఉన్నట్లు తెలిపారు. ఈ అధ్యయనంలో మరో ముఖ్యమైన విషయం స్వీట్ స్పాట్ భావన. తక్కువ సమయం సంగీతం విన్నప్పటికీ కొంత ప్రయోజనం కనిపించినా, అది ఎక్కువగా లేదు. అదే విధంగా, చాలా ఎక్కువసేపు వినడం కూడా అదనపు ప్రయోజనాన్ని ఇవ్వలేదు. కాబట్టి 24 నిమిషాలు అత్యంత సమర్థవంతమైన సమయంగా గుర్తించారు. ఆందోళన ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఒక ప్రధాన మానసిక ఆరోగ్య సమస్య. దీనికి ప్రత్యామ్నాయంగా ఔషధాలు కాకుండా ఇతర మార్గాలను అన్వేషిస్తున్న వారికీ ఈ విధానం ఉపయోగపడుతుంది. సంగీత ఆధారిత చికిత్సల ముఖ్య ప్రయోజనాలు ఏమిటంటే ఇవి సులభంగా అందుబాటులో ఉండటం, తక్కువ ఖర్చుతో ఉండటం, రోజువారీ జీవితంలో సులభంగా అమలు చేయగలగటం.

**మానసిక ఆరోగ్యానికి మేలైన పద్ధతి..**
సంగీతం మెదడుపై ఎలా పనిచేస్తుందనే విషయంలో కూడా శాస్త్రవేత్తలు కొన్ని ఆసక్తికర విషయాలను వెల్లడించారు. సంగీతం వినడం ద్వారా ఒత్తిడి హార్మోన్ అయిన కార్టిసోల్ స్థాయిలు తగ్గుతాయి. ఆనందం, రివార్డ్‌కు సంబంధించిన మెదడు భాగాలు ఉత్తేజితమవుతాయి. అలాగే గుండె వేగం, శ్వాస నియంత్రణలోకి వస్తాయి. ధ్యానం వంటి పద్ధతులతో కలిపినప్పుడు ఈ ప్రభావం మరింత పెరుగుతుంది. అయితే ఈ పరిశోధనకు కొన్ని పరిమితులు కూడా ఉన్నాయి. ఇది తక్కువ కాల ప్రభావాలపై మాత్రమే దృష్టి పెట్టింది. దీర్ఘకాలంలో ఈ ప్రయోజనాలు కొనసాగుతాయా లేదా అనేది ఇంకా స్పష్టంగా తెలియాల్సి ఉంది. అంతేకాకుండా, ప్రతి వ్యక్తి సంగీతానికి భిన్నంగా స్పందిస్తాడు కాబట్టి, అందరికీ ఒకే విధంగా ఫలితాలు రావని పరిశోధకులు చెబుతున్నారు. ఒత్తిడి లేదా ఆందోళనగా అనిపించినప్పుడు రోజుకు 20 నుంచి 30 నిమిషాలు ప్రశాంతమైన సంగీతాన్ని వినడం ఒక సులభమైన, ప్రమాదరహిత మార్గంగా ఉపయోగపడే అవకాశం ఉందని చెబుతున్నారు. ఇది తీవ్రమైన సమస్యలకు పూర్తి పరిష్కారం కాకపోయినా, మైండ్‌ఫుల్‌నెస్, వ్యాయామం, థెరపీ వంటి ఇతర పద్ధతులతో కలిపి ఉపయోగిస్తే మంచి ఫలితాలు పొందవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

## అధిక ఉష్ణోగ్రతలతో
# తగ్గుతున్న శారీరక చురుకుదనం..

పరిశోధకుల అధ్యయనంలో వెల్లడి..



కాలమాన మార్పుల ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఈ అధిక ఉష్ణోగ్రతలు భవిష్యత్తులో మనిషి ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపవచ్చని తాజా అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి. ది లాన్సెట్ గ్లోబల్ హెల్త్ జర్నల్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం, 2050 నాటికి పెరుగుతున్న వేడి కారణంగా ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది శారీరక చురుకుదనం కోల్పోయే ప్రమాదం ఉందని వెల్లడైంది. ఈ అధ్యయనం అంచనా ప్రకారం అధిక ఉష్ణోగ్రతల వల్ల ప్రతి సంవత్సరం అదనంగా సుమారు 7 లక్షల ముందస్తు మరణాలు సంభవించే అవకాశం ఉంది. అలాగే ఉత్పాదకతలో సుమారు 3.68 బిలియన్ డాలర్ల నష్టం కలగవచ్చని పేర్కొంది. ముఖ్యంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) నిర్దేశించిన శారీరక చురుకుదనాన్ని 2030 నాటికి 15 శాతం పెంచాలన్న లక్ష్యానికి ఇది పెద్ద అడ్డంకిగా మారవచ్చని పరిశోధకులు అభిప్రాయపడ్డారు.

**ప్రతి లక్ష మందికి 10.62 మరణాలు..**
లాటిన్ అమెరికా దేశాలకు చెందిన శాస్త్రవేత్తలు, ముఖ్యంగా అర్జెంటీనాలోని పాంటిఫికల్ కాథలిక్ యూనివర్సిటీ పరిశోధకులు ఈ అధ్యయనాన్ని నిర్వహించారు. ఇందులో భారత్ పరిస్థితిని కూడా విశ్లేషించారు. తక్కువ ఉద్గారాలు, ప్రస్తుత ధోరణులు అలాగే కొనసాగడం, అధిక ఫాసిల్ ఇంధన వినియోగం వంటి మూడు భవిష్యత్ పరిస్థితుల్లో 2050 నాటికి భారత్‌లో శారీరక చురుకుదనం లోపంతో ప్రతి లక్ష మందికి సుమారు 10.62 మరణాలు సంభవించే అవకాశం ఉందని అంచనా వేశారు. వాతావరణ మార్పుల కారణంగా ప్రపంచం మరింత వేడెక్కుతోంది. ఈ పెరుగుతున్న వేడి మనుషులు వ్యాయామం చేయగల సామర్థ్యాన్ని తగ్గిస్తుంది. ఎన్విరాన్మెంటల్ రీసెర్చ్ హెల్త్ జర్నల్‌లో ప్రచురితమైన మరో అధ్యయనం ప్రకారం ఉష్ణమండల, ఉపఉష్ణమండల ప్రాంతాల్లో అత్యధిక వేడి, తేమ ఉన్న సమయాల్లో యువత, వృద్ధులు సురక్షితంగా శారీరక కార్యకలాపాలు చేయలేకపోతున్నారు. అటువంటి పరిస్థితుల్లో కూర్చోవడం లేదా పడుకోవడం మాత్రమే సాధ్యమవుతుంది.

**వ్యాయామం చేయట్లేదు..**
ప్రస్తుతం కూడా శారీరక చురుకుదనం లోపం ఒక ప్రధాన ప్రపంచ ఆరోగ్య సమస్యగా ఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం ప్రతి ముగ్గురిలో ఒకరు వారానికి అవసరమైన వ్యాయామ ప్రమాణాలను చేరుకోలేకపోతున్నారు. డబ్ల్యూహెచ్ఓ సూచనల ప్రకారం 18–64 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్నవారు వారానికి కనీసం 150 నిమిషాల మోస్తరు వ్యాయామం లేదా 75 నిమిషాల తీవ్రమైన వ్యాయామం చేయాలి. అలాగే వారానికి కనీసం రెండు రోజులు కండరాల బలపరిచే వ్యాయామాలు చేయాలని సూచిస్తోంది. 2000 నుంచి 2022 వరకు 156 దేశాల డేటాను విశ్లేషించిన ఈ అధ్యయనం, 2050 వరకు ఉష్ణోగ్రతల ప్రభావాన్ని అంచనా వేసింది. దీని ప్రకారం, సగటు ఉష్ణోగ్రత 27.8 డిగ్రీల సెల్సియస్‌కు పైగా ఉన్న ప్రతి అదనపు నెలకు ప్రపంచవ్యాప్తంగా శారీరక చురుకుదనం లోపం 1.5 శాతం పెరగనుంది. తక్కువ, మధ్యస్థ ఆదాయ దేశాల్లో ఇది 1.85 శాతం వరకు పెరగవచ్చని అంచనా.

**7 లక్షల వరకు మరణాలు సంభవించే ప్రమాదం..**
2050 నాటికి ఈ పరిస్థితులు 4.7 లక్షల నుంచి 7 లక్షల వరకు అదనపు మరణాలకు దారి తీసే అవకాశం ఉందని పరిశోధకులు పేర్కొన్నారు. ముఖ్యంగా ఉష్ణమండల ప్రాంతాల్లో ఇది మరింత ప్రభావం చూపవచ్చని హెచ్చరించారు. ఈ సమస్యకు పరిష్కారంగా పలు చర్యలను కూడా పరిశోధకులు సూచించారు. వ్యాయామ మార్గదర్శకాల్లో వేడి ప్రమాదాలపై అవగాహన కల్పించడం, నీడ కలిగిన నడక మార్గాలను అభివృద్ధి చేయడం, ప్రమాదంలో ఉన్న వర్గాల కోసం చల్లని వ్యాయామ సదుపాయాలను అందుబాటులోకి తేవడం, ఉద్యోగ స్థలాల్లో వేడి భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయడం వంటి చర్యలు అవసరమని పేర్కొన్నారు. శారీరక చురుకుదనం లోపాన్ని కేవలం జీవనశైలి ఎంపికగా కాకుండా, వాతావరణ మార్పులతో సంబంధం ఉన్న ముఖ్యమైన ఆరోగ్య సమస్యగా చూడాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. లేకపోతే భవిష్యత్తులో హృదయ సంబంధిత వ్యాధులు, మెటబాలిక్ సమస్యలు పెరగడంతోపాటు ఆర్థిక నష్టాలు కూడా పెరిగే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు.

నినాదం
**మార్కెట్**

## భారీగా నష్టపోయిన
# స్టాక్ మార్కెట్..
**సెన్సెక్స్ 700 పాయింట్లు నష్టం**




భారత స్టాక్ మార్కెట్ సోమవారం భారీగా నష్టపోయింది. బీఎస్ఈ సెన్సెక్స్ 700 పాయింట్ల నష్టంతో ముగిసింది. ఉదయం ట్రేడింగ్ భారీ నష్టాలతో ప్రారంభం కాగా.. తర్వాత కొద్దిగా కోలుకుంది. ట్రేడింగ్ ముగిసే సమయానికి 702.68 పాయింట్ల (0.91 శాతం) నష్టంతో 76,847.57 వద్ద ముగిసింది. ఉదయం సెన్సెక్స్ 75,937.16 పాయింట్ల వద్ద నష్టాలతో ప్రారంభమైంది. ఒక దశలో 1600 పాయింట్ల నష్టంతో 75,868.32 వద్ద కనిష్టాన్ని చేరుకుంది. తర్వాత కోలుకుని 702 పాయింట్ల నష్టంతో ముగిసింది. ఇక నిఫ్టీ కూడా భారీగా పతనమైంది. 207.95 పాయింట్ల నష్టంతో 23,842.65 వద్ద ముగిసింది. హార్ముజ్ జలసంధి దిగ్బంధం వంటి అంతర్జాతీయ పరిణామాలు, చమురు ధరల పెరుగుదల వంటివి మార్కెట్‌కు భారీ నష్టాలు కలిగించాయి. పీఎస్‌యూ బ్యాంకులు, ఫైనాన్షియల్, బ్యాంకింగ్ స్టాక్స్ వంటివి సెల్లింగ్ ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఐసీఐసీఐ బ్యాంక్, ఎన్టీపీసీ, యాక్సిస్ బ్యాంక్ వంటి కొన్ని స్టాక్స్ మాత్రమే లాభాల్ని చవిచూశాయి. టీసీఎస్, ఇండిగో, మారుతీ సుజుకీ, రిలయన్స్, బజాజ్ ఫైనాన్స్ సంస్థల స్టాక్స్ నష్టపోయాయి. ఆటో స్టాక్స్ అత్యధిక నష్టాలు చవిచూశాయి. మరోవైపు రూపాయి విలువ పతనమైంది. డాలర్‌తో దాదాపు 56 పైసలు నష్టపోయిన రూపాయి 93.39 వద్ద కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ క్రూడాయిల్ ధర 102 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఒక ఔన్స్ బంగారం ధర 4717 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

# సంపాదనంతా నీళ్లలా ఖర్చయిపోతున్నదా..

## అయితే ఈ మనీ సేవింగ్ టిప్స్ మీ కోసమే..!

మనిషి సంతోషంగా జీవించాలంటే బతకడానికి కావాల్సిన కనీస అవసరాలు తీర్చుకోగలగాలి. ఆ అవసరాలన్నీ డబ్బుతో ముడిపడి ఉంటాయి. అందుకే ప్రతి ఒక్కరు అవకాశాలు, వనరులను బట్టి తమతమ స్థాయిలో డబ్బు సంపాదించే ప్రయత్నం చేస్తుంటారు. అయితే సంపాదించిన డబ్బును ఎలా పొదుపు చేయాలనేది చాలామందికి తెలియదు. అందుకే అతిగా ఖర్చు చేస్తారు. అలా అనవసరపు ఖర్చు చేయడంవల్ల చేతిలో డబ్బు నిలువదు. అత్యవసర పరిస్థితులు ఎదరైనప్పుడు చేతిలో డబ్బులు లేకపోతే అవస్థలు పడాల్సి వస్తుంది. అలాంటి అవస్థలు తప్పాలంటే సంపాదించిన దానిలో నెలకు కనీసం 1% నుంచి 5% అయినా సేవ్ చేయాలని నిపుణులు చెబుతున్నారు. మరి మనీని ఎలా సేవ్ చేయాలో ఇప్పుడు చూద్దామా..?

**కార్డులకు దూరం**
ఈ రోజుల్లో డెబిట్, క్రెడిట్ కార్డులు, ఫోన్ పే, గూగుల్‌పే లాంటి ఆన్‌లైన్ చెల్లింపులు పెరుగుతున్నాయి. చాలామంది నగదుకు బదులుగా వాటినే ఉపయోగించేందుకు ఇష్టపడుతున్నారు. అయితే కార్డులను ఉపయోగించడంవల్ల మీరు సాధారణం కంటే ఎక్కవ డబ్బును ఖర్చు చేస్తారని నిపుణులు అంటున్నారు. ఎందుకంటే మీ కార్డులో నుంచి ఎంత డబ్బు బయటకు వెళ్తుందో పట్టించుకోరని, అతిగా ఖర్చు చేసి తిరిగి చెల్లించాల్సి వచ్చినప్పుడు బాధపడాల్సి వస్తుందని చెబుతున్నారు. కాబట్టి కార్డులకు బదులుగా నగదును ఖర్చులకు వాడితే భయంతో తక్కువ ఖర్చు చేస్తారని అంటున్నారు. దాంతో డబ్బు సేవ్ అవుతుందని చెబుతున్నారు.




**అవసరం లేని కొనుగోళ్లు వద్దు**
చాలామంది ఉపయోగం లేని వస్తువులు కొనడమో.. లేక అవసరం లేని వాటికి అనవసరంగా డబ్బు ఖర్చు చెయ్యడమో చేస్తుంటారు. ఇలా అదనపు వస్తువులకు చేసే ఖర్చు తగ్గించుకోవడానికి ప్రయత్నించాలి. వీలైతే వారం రోజుల్లో ఒకరోజు జీరో ఖర్చు రోజుగా పెట్టుకోండి. ఆ రోజు మాత్రం ఎలాంటి ఖర్చు చెయ్యకుండా డబ్బును సేవ్ చెయ్యండి. ప్రతి వారం మీ ఖర్చును తగ్గించుకోవడానికి ఇది ఒక మంచి మార్గంగా పని చేస్తుందని అంటున్నారు నిపుణులు.

**పార్టీలు, విహార యాత్రలు**
కొందరు ఏ అవకాశం వచ్చినా పార్టీలు, విహార యాత్రలంటూ డబ్బులు ఖర్చు పెట్టేస్తుంటారు. అలా కాకుండా ఇంట్లోనే సరదాగా ఫ్రెండ్స్‌తో ఎంజాయ్ చెయ్యండి. దాంతో డబ్బు కూడా చాలా సేవ్ అవుతుంది. ఇక ఈ రోజుల్లో అందరూ సొంత వాహనాలపైనే ఎక్కువగా ట్రావెలింగ్ చేస్తున్నారు. అయితే ఎక్కువ దూరం వెళ్లాల్సి వచ్చినప్పుడు మీరు కారు లేదా బైక్‌ను ఉపయోగించడం కంటే ప్రజా రవాణాను ఉపయోగిస్తే ఎంతో కొంత ఆదా అవుతుంది. అలాగే లాంగ్ జర్నీస్‌లో బయట ఫుడ్ తినడం కంటే మీ కోసం, మీ పిల్లల కోసం ఇంట్లో తయారు చేసిన ఆహారాన్ని ప్యాక్ చేయండి. డబ్బు సేవింగ్‌తో పాటు ఆరోగ్యానికి కూడా హాని ఉండదు.

**పాత వస్తువులు అమ్మేయండి**
చాలామంది ఇళ్లల్లో అవసరం లేని వస్తువులు ఉంటాయి. వాటిని స్టోర్ రూమ్‌లో వేసి చేతులు దులుపుకుంటారు. కానీ అలాంటి అనవసరపు వస్తువులు ఇంట్లో ఉంటే అమ్మేయడం మంచిది. ఎందుకంటే అవసరం లేని వస్తువులు ఇంట్లో ఉంటే ఇల్లు ఇరుకుగా అనిపిస్తుంది. ఎటు చూసినా వస్తువులే కనిపించడంవల్ల మనసుకు కూడా చికాకుగా ఉంటుంది. కాబట్టి అలాంటి వస్తువులను వెంటనే అమ్మేయాలి. ఈ రోజుల్లో ఇంటర్నెట్‌లో వస్తువులను విక్రయించడం గతంలో కంటే సులభం. ఏదైనా పాత వస్తువు ప్లేస్‌లో కొత్తది కొనాలనుకున్నప్పుడు.. పాతదాన్ని రీప్లేస్ చేసుకుంటే డబ్బు ఆదా అవుతోంది.

**బాటిల్ వాటర్**
మరో ముఖ్యమైన విషయం బాటిల్ వాటర్. ఈ విషయంలో చాలామంది అనుకోకుండానే ఎక్కువ మొత్తం ఖర్చు చేస్తారు. రోజుకు రూ.20 మాత్రమే కదా అని నీళ్లు కొనుక్కొస్తుంటారు. కానీ నెలకు లెక్క చూస్తే పెద్ద మొత్తమే ఖర్చవుతుంది. అలా కాకుండా ట్యాప్ వాటర్ తాగితే మనీ సేవ్ అవుతుంది. ఒకవేళ టాప్ వాటర్ తాగేందుకు మీరు ఇష్టపడనట్లయితే మీ వంటగదిలో వాటర్ ఫిల్టర్ పెట్టించుకోండి. ఇది కాస్త పెద్ద పెట్టుబడే అయినప్పటికీ.. రోజూ బాటిల్ వాటర్ కొనుగోలుతో పోల్చుకుంటే దీర్ఘకాలికంగా పొదుపే అవుతుంది.

**రిచార్జ్ ప్లాన్స్**
ఈ రోజుల్లో చాలామంది బడ్జెట్‌కు మించిన ప్లాన్‌ని ఎంచుకుంటారు. మీరు మీ ఫోన్‌ను ఎలా ఉపయోగిస్తున్నారో బాగా పరిశీలించండి. మీ అవసరాలకు అనుగుణంగా ఉత్తమమైన ప్లాన్‌లను ఉపయోగించుకోండి. ఎందుకంటే ఎక్కువ డేటాను ఉపయోగించనప్పటికీ రిచార్జ్ ప్లాన్ మాత్రం భారీగా చేసుకుంటారు. అలాగే ఇంట్లో ఉండే టీవీ రిచార్జ్ ప్లానింగ్‌లోనూ అలాంటి తప్పులే చేస్తే సరిదిద్దుకోండి. టీవీ ప్లాన్‌లో మీకు ఉన్న అన్ని ఛానెల్‌లు నిజంగా అవసరమా అనేది కూడా ఆలోచించండి. అలా మీరు చూసే చానెల్స్‌కు మాత్రమే రిచార్జ్ చేయించుకుంటే ఖర్చు కొంతైనా తగ్గుతుంది.

# టీసీఎస్‌లో కొలువుల జాతర..
**ఈ ఏడాది 25,000 మందికి అవకాశం**




ప్రస్తుతం ఐటీ రంగంలో ఉద్యోగాల కోత కొనసాగుతోంది. అనేక సంస్థలు వేలాది మంది ఉద్యోగుల్ని తొలగిస్తున్నాయి. అయితే, టీసీఎస్ మాత్రం ఉద్యోగుల్ని నియమించుకునే పనిలో ఉంది. ఐటీ సేవలు అందిస్తున్న ఇండియన్ కంపెనీ టీసీఎస్ (టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్). 2026–27 ఆర్థిక సంవత్సరంలో ఈ సంస్థ 25,000 మంది ఫ్రెషర్స్‌కు అవకాశం కల్పించనుంది. సంస్థ సీఈవో, ఎండీ కే క్రితివాసన్ దీనికి సంబంధించిన వివరాల్ని వెల్లడించారు. డిమాండ్‌కు అనుగుణంగా కాలేజ్ గ్రాడ్యుయేట్లను ఎంపిక చేసుకుంటామని తెలిపారు. ఆయన చెప్పిన వివరాల ప్రకారం.. ఒకపక్క ఐటీ కంపెనీలకు అవరోధాలు ఎదురవుతున్నా గత ఆర్థిక సంవత్సరంలో టీసీఎస్ మాత్రం 44,000 మంది ఫ్రెషర్లను నియమించుకుంది. దేశంలో గత ఏడాది అత్యధిక నియామకాలు చేపట్టిన ప్రైవేటు కంపెనీగా కూడా నిలిచింది. కొత్తగా ఎంపికైన ఫ్రెషర్లు పూర్తిస్థాయిలో ఉద్యోగంలో చేరేందుకు తొమ్మిది నెలలు పడుతుంది. 9 నెలల శిక్షణ అనంతరం ఉద్యోగులకు ప్రాజెక్టులు అప్పగిస్తారు. ఇదే సమయంలో 12,000 మందిని తొలగించింది. అయితే, ఉద్యోగుల్ని తొలగించేందుకు ఏఐ కారణం కాదని సీఈవో కే క్రితివాసన్ చెప్పారు. కంపెనీలో బాగా పనిచేసినంత కాలం తొలగింపు ఉండదని ఆయన అన్నారు. సీనియర్ లెవల్ ఉద్యోగుల్ని ఎక్కువగా తొలగించినట్లు చెప్పారు. మరోవైపు టీసీఎస్‌లో ఉద్యోగులకు భారీ స్థాయిలో వేతనాలు పెరగబోతున్నట్లు సమాచారం. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి టీసీఎస్‌కు 40 బిలియన్ డాలర్ల కాంట్రాక్ట్ దక్కినట్లు తెలుస్తోంది. ఇటీవల నాసిక్ టీసీఎస్‌లో మహిళా ఉద్యోగులపై వేధింపులు వంటి అంశాలతో ఈ సంస్థ వార్తల్లో నిలుస్తోంది.

# ఖరీదెక్కనున్న మారుతి కార్లు!..
**సంకేతాలిచ్చిన కంపెనీ ఈడీ పార్థో బెనర్జీ**

కార్ల తయారీలో అగ్రగామి సంస్థయైన మారుతి సుజుకీ..కొనుగోలుదారులకు షాకివ్వబోతున్నది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా కమోడిటీ ఉత్పత్తుల ధరలు భగ్గుమనడంతో ఇప్పటికే పలు వాహన సంస్థలు ధరలు పెంచగా..తాజాగా ఇదే జాబితాలోకి మారుతి కూడా చేరబోతున్నది. ప్రస్తుత త్రైమాసికంలోనే వాహన ధరలను పెంచబోతున్నట్టు కంపెనీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పార్థో బెనర్జీ సంకేతాలిచ్చారు. ఎప్పటి నుంచి, ఎంత శాతం మేర పెంచేదానిపై ఆయన సమాధాన్ని దాటవేశారు. కంపెనీకి చెందిన 108 ఈ–విటారా యూనిట్లను బుకింగ్ చేసుకున్న కస్టమర్లకు శనివారం ఆయన హైదరాబాద్‌లో అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలో ఈవీలకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ఈ–విటారాను అందుబాటులోకి తీసుకొచ్చినట్టు, దేశంలో ఏ నగరంలో లేనంత ఈవీల వినిమయం హైదరాబాద్‌లో అత్యధికంగా 14.5 శాతంగా ఉన్నదన్నారు. నగరంలో ప్రతి ఐదు కిలోమీటర్లకు ఒక ఛార్జింగ్ పాయింటు అందుబాటులో ఉండటం కూడా ఈవీల వినిమయానికి ఊపునిచ్చిందన్నారు. తెలంగాణ వ్యాప్తంగా 256 ఛార్జింగ్ పాయింట్లు ఉండగా, వీటిలో 119 ఒక హైదరాబాద్‌లో ఉండటం విశేషమన్నారు. అలాగే 2030 నాటికి దేశవ్యాప్తంగా లక్ష పబ్లిక్ చార్జింగ్ స్టేషన్లను నెలకొల్పబోతున్నట్టు ఆయన ప్రకటించారు.




ఇప్పటికే 2 వేల చార్జింగ్ స్టేషన్లను సంస్థ నిర్వహిస్తున్నది. మరోవైపు, పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా కంపెనీ ఎగుమతులు పడిపోయే ప్రమాదం ఉన్నదని ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. గడిచిన ఆర్థిక సంవత్సరంలో 4.50 లక్షల యూనిట్ల వాహనాలను ఇతర దేశాలకు ఎగుమతి చేసింది. అలాగే 25 వేల యూనిట్ల ఈ–విటారా కార్లు 44 దేశాలకు ఎగుమతి చేసింది.

**ఐదేండ్లలో మరో నాలుగు ఈవీలు**
దేశవ్యాప్తంగా ఈవీలకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని 2031 నాటికి మరో నాలుగు ఈవీ మాడళ్లను తీసుకురాబోతున్నట్టు ఆయన ప్రకటించారు. ప్రస్తుతం విడుదల చేసిన ఈ–విటారా సింగిల్ చార్జింగ్‌తో 543 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. 49 కిలోవాట్లు, 61 కిలోవాట్ల బ్యాటరీలపై ఎనిమిదేండ్లు లేదా 1.60 లక్షల కిలోమీటర్ల బ్యాటరీ వ్యారెంటీని కల్పిస్తున్నది. ఈ మాడల్‌పై భారత్ ఎన్‌క్యాప్ 5–స్టార్ రేటింగ్ కూడా ఇచ్చింది. ఈ–విటారాను కొనుగోలు చేసిన వారికి ఏడాది పాటు రూ.20 వేల విలువైన చార్జింగ్‌తోపాటు రూ.50 వేల విలువైన హోమ్ చార్జర్‌ను కూడా ఉచితంగా చేసుకునే ప్యాకేజిని అందిస్తున్నది.

# రోడ్డు భద్రత ప్రతిఒక్కరి బాధ్యత

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్





**వికారాబాద్, ఏప్రిల్ 13(నినాదం):** రోడ్డు భద్రత ప్రతి ఒక్కరిదని రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. 99 రోజుల ప్రజపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలో పోలీసు అధికారుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైయ్యారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా వికారాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐ పి ఎస్ నేతృత్వంలో ఏప్రిల్ 13 నుండి 18 వరకు నిర్వహించనున్న ఈ అవగాహన వారోత్సవాల మొదటి రోజున, వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అత్వెల్లి గ్రామంలో గ్రామ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరుకాగా, జిల్లా ఎస్పీ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ, ప్రతి ప్రాణం విలువైందని, రోడ్డు ప్రమాదాలతో ఎన్నో కుటుంబాలు వీధిన పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం నిబంధనలు అమలు చేయడం వల్ల మాత్రమే కాకుండా, ప్రజల్లో మార్పు వచ్చినప్పుడే ప్రమాదాలను అరికట్టగలమని ఆయన పేర్కొన్నారు. కేవలం అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ చేసే సమయంలో మొబైల్ ఫోన్ వాడటం వంటి చిన్నపాటి నిర్లక్ష్యాలే పచ్చని కుటుంబాల్లో తీరని శోకాన్ని మిగిలిస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడమే అరైవ్ అలైవ్ ప్రధాన ఉద్దేశమని తెలియజేశారు. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐ పి ఎస్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో ప్రమాదాల నివారణకు పోలీసు శాఖ మరియు ఇతర శాఖలు సమన్వయంతో పని చేస్తాయని తెలిపారు. ప్రతి గ్రామంలో సర్పంచ్ అధ్యక్షతన 8 నుండి 9 మంది సభ్యులతో 'గ్రామ స్థాయి రోడ్ సేఫ్టీ కమిటీలను' ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కమిటీలో రిటైర్డ్ ఉపాధ్యాయులు, డాక్టర్లు, అంగన్‌వాడి,ఆశా వర్కర్లు, యువజన సంఘాలతో పాటు కనీసం ముగ్గురు మహిళా సభ్యులు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, వీరంతా రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేసి ప్రజలను చైతన్యపరచాలని పిలుపునిచ్చారు. ప్రతి ఎస్ హెచ్ వో, ఎం పి డివో తమ పరిధిలోని ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి, రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చడం, తెరిచి ఉన్న బావులను మూసివేయడం, రోడ్లకు ఇరువైపులా ఉన్న పొదలను తొలగించడం వంటి పనులను యుద్ధప్రతిపాదికన చేపట్టాలని ఆదేశించారు. ట్రాక్టర్ డ్రైవింగ్ వల్ల జరిగే ప్రమాదాలు నివారించేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ముఖ్యంగా చీకటి ప్రాంతాల్లో లైటింగ్ ఏర్పాటు చేయడం రోడ్ల సమతలీకరణకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. రోడ్డు భద్రత ప్రచారం కోసం ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేసి, సమాచారాన్ని వేగంగా చేరవేస్తామని ఎస్పీ వివరించారు. ఈ నేపథ్యంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణకు, నిబంధనల పాటింపునకు సంబంధించి అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఉమ శంకర్ ప్రసాద్ గారు,వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి,వికారాబాద్ ఇన్స్పెక్టర్ రఘు కుమార్ గారు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఇతర పోలీస్ అధికారులు, వివిధ శాఖల సమన్వయకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రోడ్ల ఆక్రమణ అక్రమ నిర్మాణాలపై అధికారుల చర్యలు



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 13 (నినాదం):** గాజుల రామారం సర్కిల్ కేంద్రం గాజులరామారం లో రహదారి అక్రమ ఆక్రమణలను సిఎంసి కమిషనర్ ఆదేశాల మేరకు పోలీసు సిబ్బంది సహాయంతో తొలగించారు. సర్కిల్ పరిధిలో రహదారులపై అక్రమ, ఆక్రమణలు చేసినచో చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఉప కమిషనర్ శ్రీపాద రామేశ్వర్ అక్రమ ఆక్రమణదారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది, టౌన్ ప్లానింగ్ ఏసిపి సుమిత్ర, టి పి ఎస్ మచెందర్, ట్రాఫిక్ పోలీసు సిబ్బంది, లా అండ్ ఆర్డర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన



**అల్వాల్, ఏప్రిల్ 13 (నినాదం):** అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోనిమచ్చ బొల్లారం గంగ ఎవెన్యూ లో పార్క్ పహాని గోడ నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్. కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. సుమారు 2300 చదరపు విస్తీర్ణం లో24 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఈ గోడ పనులు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు చెరువుతో ఈ నిధులు మంజూరైనట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ అవుట్లెట్ లేకుండా చాలా ఇబ్బందులకు గురి అవుతున్నామని కార్పొరేటర్ కు కాలనీ వాసులు విన్నవించారు. 40 ఫీట్ రోడ్డు పార్కు స్థలమునకు కాంపౌండ్ వాల్ నిర్మాణం మౌలిక వసతులను కల్పించాలని ఆయన దృష్టికి తీసుకువచ్చారు మాజీ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ కాలనీవాసంతో చర్చించారు. కాలనీవాసులు జోసఫ్ రెడ్డి, రెహమాన్, లక్ష్మారెడ్డి, విష్ణు, అంజి, మహేష్ రెడ్డి, సుందరం, ప్రతీప్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నాయకులు నిమ్మ అశోక్ రెడ్డి, బిల్డర్ జోగిరాజు, లడ్డు రెడ్డి, శ్రీశైలం యాదవ్, దీట్లస్వామి కొండల్ రెడ్డి, దేవేందర్, కేబుల్ శేఖర్ ,సంపత్, యాదవ్, బుచ్చిరెడ్డి, సంతోష్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు

## శ్రీనివాస, అభయాంజనేయ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎంపీ రాజేందర్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 13 (నినాదం):** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ శ్రీనివాస నగర్ కాలనీలో నిర్వహిస్తున్న శ్రీ శ్రీనివాస, అభయాంజనేయ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో మల్కాజ్ గిరి ఎంపి ఈటల రాజేందర్ పాల్గొని స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిరివర్ధన్ రెడ్డి, బిక్షపతి యాదవ్, నరేంద్ర చౌదరి, సుబ్బారావు, ఎంఎస్ రాజు, భార్గవి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మేరా యువ భారత్‌కు సిద్దిపేట విద్యార్థిని సౌమ్య ఎంపిక



**సిద్దిపేట, ఏప్రిల్ 13(నినాదం):** సిద్దిపేట ప్రభుత్వ కళాశాల (అటామానస్) విద్యార్థిని, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ టి. సౌమ్య మరోసారి ప్రతిభ కనబరిచింది. దేశవ్యాప్తంగా నిర్వహించిన "మై భారత్ బడ్జెట్ ఇబవర్ 2026" కార్యక్రమంలో పాల్గొన్న 12 లక్షల మంది యువతలో సౌమ్య ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా, భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీతో వర్చువల్ డైలాగ్‌లో పాల్గొనే అరుదైన అవకాశం సౌమ్యకు లభించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి. సునీత, వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి అయోధ్య రెడ్డి మరియు అధ్యాపకులు, చీఫ్ ప్రోగ్రాం ఆఫీసర్లు విద్యార్థులు సౌమ్యను అభినందించారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటిద్దాం.. ప్రమాదాలను అరికడదాం





### జవహర్‌నగర్ ఎస్‌హెచ్‌ఓ సైదులు

**జవహర్‌నగర్, ఏప్రిల్ 13 (నినాదం):** రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రమాదాలను అరికడదామని ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి సురక్షితంగా గమ్యాన్ని చేరాలని జవహర్ నగర్ ఎస్ హెచ్ ఓ సైదులు పిలుపునిచ్చారు. ఎరైవ్‌బి ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా జవహర్ నగర్ పోలీసులు, జిహెచ్ఎంసి అధికారులు సంయుక్తంగా సోమవారం జవహర్ నగర్ లో రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా సైదులు మాట్లాడుతూ ప్రజా సహకారం రోడ్డు భద్రతలో కీలకమని, రోడ్డు భద్రతలో అవగాహన ముఖ్యమని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించి, సుఖమయ ప్రయాణానికి సహకరించాలన్నారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండాలని, సురక్షిత ప్రయాణానికి, లైసెన్స్ తో పాటు, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. జవహర్ నగర్ ప్రాంతాన్ని ప్రమాద రహిత జవహర్ నగర్ గా తీర్చిదిద్దేందుకు పోలీసులు కట్టుబడి ఉన్నారని స్పష్టం చేశారు. మైనర్లు వాహనం నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని, వారితో పాటు వారి పేరెంట్స్ ను కూడా బాధ్యులుగా చేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించి రోడ్డు భద్రతలో భాగస్వాములు కావాలన్నారు. అనంతరం రోడ్డుపై గల గుంతలను పూడ్చుతూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఎస్ఐ రాము నాయక్, జిహెచ్ఎంసి అధికారులు సందీప్, నవీన్ గౌడ్, కాలనీవాసులు యాకస్వామి, సరిత, సుప్రియ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరి భాగస్వామ్యంతోనే కాలనీల అభివృద్ధి

### కాలనీవాసుల సొంత నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు

### మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్



**జవహర్‌నగర్, ఏప్రిల్ 13 (నినాదం):** ప్రజలందరికీ భాగస్వామ్యంతోనే ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ప్రగతిలో ప్రతి పనికి ప్రభుత్వం పై ఆధారపడకుండా ప్రజలందరి భాగస్వామ్యంతో సొంత నిధులతో అభివృద్ధి చెందవచ్చునని జవహర్ నగర్ మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్ తెలిపారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ చంద్రపురి కాలనీలోని ముత్తుస్వామి కాలనీలో కాలనీవాసుల సహకారంతో సోమవారం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ నిహారిక గౌడ్ తో కలిపి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధిలో ప్రభుత్వ సహకారంతో పాటు ప్రజల భాగస్వామ్యం ఉన్నప్పుడే ఆ ప్రాంతం త్వరగా అభివృద్ధి చెందుతుందని అభివృద్ధిలో అందరూ మమేకమైనప్పుడే అభివృద్ధిలో ముందడుగు వేస్తామని తెలిపారు. ఈ గొప్ప కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ నిహారిక గౌడ్ రూ. 75000 ఆర్థిక సహాయం అందించడం అభినందనీయ మనీ అలాగే తమ వంతు సహాయంగా రచన స్కూల్ ప్రిన్సిపల్ శ్రీకాంత్ రెడ్డి ఆర్థిక సహకారం తోపాటు కాలనీలోని ప్రజలందరూ కొంత మొత్తం వేసుకొని ఈ మహత్కర కార్యాన్ని చేపట్టడం శుభ సూచకమన్నారు. ప్రాంతాలు అభివృద్ధి చెందినప్పుడే ఊరు అభివృద్ధి చెందుతుందని తద్వారా దేశం పురోగాభివృద్ధిలో ముందుకు పయనిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవకుడు బూడిద వెంకటేష్, మహేందర్ యాదవ్, భాస్కర్ గౌడ్, అనిల్ ముదిరాజ్, కిషోర్, కిరణ్, రవి, కర్ణాకర్, వంశీ, విజయ్ ,రాజు పటాన్, రాము, భరత్ ,రాములమ్మ, యాదలక్ష్మి, నాగమణి, శకుంతల కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## బోరు బావుల్లోకి మురుగునీరు చేరకుండా చర్యలు చేపట్టాలి

### • ప్రజావాణిలో రావుల శేషగిరి ఫిర్యాదు



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 13 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ రావి నారాయణరెడ్డి నగర్ ఈస్ట్ రోడ్ నెంబర్ 3,5 లో 10 ఇళ్లలో వేసుకున్న బోర్ బావులలోకి డ్రైనేజీ మురుగునీరు కలిసి కలుషితమవుతున్నాయని సోమవారం జరిగిన ప్రజావాణిలో బిజెపి తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సెల్ఫోన్ కన్వీనర్ జాతుల రామారం డివిజన్ మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి ఫిర్యాదు చేశారు. బోరు బావులలోకి స్థానికంగా నిర్మించిన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం సక్రమంగా లేకపోవడంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీలో వెళ్లవలసిన మురుగునీరు బోరు బావులలోకి వెళ్లడంతో ఆ నీరు పూర్తిగా కలుషితం అయిపోయి వినియోగానికి వీలుకాకుండా మారాయని ఫిర్యాదులో వివరించారు. బోరు బావుల్లోకి మురుగునీరు చేరడానికి గల కారణాలపై సమగ్రంగా పరిశీలించి బోరుబావుల నీరు కలుషితం కాకుండా శాశ్వత ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని రావుల శేషగిరి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మోర్చా ఓబీసీ ఉపాధ్యక్షులు లక్కోజి మురళీకృష్ణ, కాలనీ అధ్యక్షులు భాస్కర్, జోగారావు, లోకేష్, ఈశ్వర్, శ్రీనివాస్, వెంకట్, రంజిత్ మండల్, మహేందర్ రెడ్డి ఎల్లయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలు అరికట్టడానికి ముందుకు రండి






### హెల్మెట్ ధారణ ప్రాణ రక్షణకే
### గ్రామాల్లో రోడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేస్తున్నాం
### పటాన్చెరు డీఎస్పీ ప్రభాకర్

**పటాన్చెరు, ఏప్రిల్ 13(నినాదం):** రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పటాన్చెరు డీఎస్పీ ప్రభాకర్ కోరారు. సోమవారం భానూర్, నందిగామ గ్రామాల్లో బిడిఎల్ ఎఐ విజయ్ కృష్ణ ఆధ్వర్యంలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అర్రివ్ అలైవ్ అనే అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ లు శాంతయ్య, విక్రమ్ గౌడ్ ల అధ్యక్షతన అవగాహన కార్యక్రమం జరిపారు. ఈ సందర్భంగా భానూర్ లో యముడి వేషంలో ఉన్న నటుడితో రోడ్డు పై హెల్మెట్ లేకుండ ప్రయాణిస్తున్న వాహన దారులకు రోడ్డు ప్రమాదాలు, వాటి నష్టాలు తెలియజేశారు. హెల్మెట్ లేని వారికి గులాబీ పూలు ఇచ్చి ఇకమీదట హెల్మెట్ ధరిస్తామని హామీ తీసుకున్నారు. గ్రామ ప్రజలతో ప్రతిజ్ఞ కూడా చేయించారు. నూతనంగా రోడ్డు సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు అరికట్టడానికి జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో అర్రివ్ అలైవ్ కార్యక్రమం చేస్తున్నాం అన్నారు. ప్రతి ఒక్కరి ప్రాణాలు విలువైనవన్నారు. ఇప్పుడు అనారోగ్యాలతో మరణించేవారికంటే ఎక్కువగా రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని తెలిపారు. ఎక్కువగా హెల్మెట్ లేని ద్విచక్ర వాహనదారులు చనిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తీవ్ర గాయాలకు గురై కుటుంబాలకు భారంగా మారుతున్నారన్నారం. ఎన్నో కుటుంబాలు రోడ్డు ప్రమాదాలతో నష్టపోతున్నాయన్నారు. రోడ్డు పై బ్లాక్ స్పాట్స్ గుర్తించి వాటి సమస్యను పరిష్కరిస్తాం అన్నారు. వివిధ శాఖలతో మాట్లాడి రోడ్డు పై గుంతలు పూడిస్తాం అన్నారు. సీఐ విజయ్ కృష్ణ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు అరికట్టేందుకు గ్రామాల్లో కమిటీలు సహకరిస్తాయన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ వద్దని సూచించారు. యువత రోడ్డు పై 360 డిగ్రీలు చూసుకుంటూ వాహనాలు నడపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడివో యాదగిరి, కార్యదర్శులు రాజేందర్, రవికుమార్, బిడిఎల్ పోలీసు బృందం పాల్గొన్నది.

## ఇంటర్‌లో అభ్యాస జూనియర్ కాలేజీ ప్రభంజనం



**అల్వాల్, ఏప్రిల్ 13 (నినాదం):** శ్రీ అభ్యాస జూనియర్ కాలేజ్ అల్వాల్ రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఇటీవల విడుదల చేసిన ఫస్ట్ ఇయర్ ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్ష ఫలితాల లో 95% ఉత్తీర్ణత సాధించారు రాష్ట్రంలోనే 25 విద్యార్థులు స్టేట్ ర్యాంక్ సాధించినందుకు అభినందన సభ ఏర్పాటు చేశారు డైరెక్టర్ విశాల్ మాట్లాడుతూ ర్యాంకు సాధించిన విద్యార్థులకు సెకండ్ ఇయర్ లో ఏమాత్రం ఫీజు లేకుండా చేయూత ఇస్తామని కాలేజీ యజమాన్యం తెలియజేశారు. అలానే ఫస్ట్ ఇయర్ అడ్మిషన్లకు గవర్నమెంట్ స్కూల్లో చదివిన విద్యార్థులకు సింగిల్ పేరెంటు విద్యార్థులకు 50% ఫీజులో రాయితీ ఉంటుందని తెలియజేశారు ఫ్యాకల్టీస్ సహాయము తో ఈ ఘనత సాధించినందుకు అభినందించారు.

## నిరుపేదలకు ఆపన్నహస్తం ముఖ్యమంత్రి సహాయ నిధి

### పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్చెరు, ఏప్రిల్ 13 (నినాదం):** ఆపత్కాల సమయంలో నిరుపేదలకు ఆపన్న హస్తం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బొల్లారం డివిజన్ పరిధిలోని బీరప్ప బస్తీకి చెందిన కాజిం ఖాన్, బీరంగూడ డివిజన్ పరిధిలోని వందన పురి కాలనీకి చెందిన బండ ప్రభాకర్ లు మెరుగైన చికిత్స కోసం ఎమ్మెల్యే జిఎంఆర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి కి దరఖాస్తు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నుండి మంజూరైన ఒక లక్ష 90 వేల రూపాయల విలువైన ఎల్ఓసి పత్రాలను సోమవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.

## సమస్యల పరిష్కారానికై ప్రజావాణిలో ఫిర్యాదు



**అల్వాల్, ఏప్రిల్ 13 (నినాదం) :** అల్వాల్ సర్కిల్ పరిధిలోని వివిధ ప్రాంతాలకు సంబంధించి సమస్యల పరిష్కారా తో పాటుగా అభివృద్ధి పనులు అమలు కు సంబంధించి ఫిర్యాదులు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఈ మేరకు సోమవారం సర్కిల్ కార్యాలయంలో డిసి భోగేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల లోని కాలనీ. బస్తీ సంక్షేమ సంఘం నుండి వచ్చిన ఫిర్యాదులను అధికారులు స్వీకరించారు. రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డైనమిక్ లీడర్ మైనంపల్లి హనుమంత రావు సూచనల మేరకు శివనగర్ కాలనీ ప్రెసిడెంట్ ప్రధాన కార్యదర్శి మరియు కమిటీ సభ్యులు అల్వాల్ మున్సిపల్ ప్రజావాణి కార్యక్రమంలో డిసి భోగేశ్వర్లని కలిసి పెండింగ్ వర్క్స్ పూర్తి చేయాలనివినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 194 డివిజన్ అధ్యక్షులు మల్లెల శివ, ఏ బ్లాక్ అధ్యక్షులు కేబుల్ శేఖర్, మాజీ బ్లాక్ అధ్యక్షులు నిమ్మ అశోక్ రెడ్డి మాజీ డిసిసి జనరల్ సెక్రెటరీ కృష్ణ గౌడ్, సందీప్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి, వెంకట్రావు,జోసెఫ్,ఎంకే నరేష్ మహిళా నాయకురాలు లక్ష్మి మరియు కాలనీ సభ్యులు శివనగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ గారు వెంకట్, కార్తీక్,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం



**ఎల్ బినగర్, ఏప్రిల్ 13 (నినాదం):** పాదచారుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతా యని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి అన్నారు. సోమవారం సరూర్ నగర్ డివిజన్ పరిధిలోని కొత్తపేట్ చౌరస్తాలో వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని శోభన్ బాబు సేవా సమితి తెలంగాణ వారి ఆధ్వర్యంలో ఆయన 18వ వర్ధంతిని పురస్కరించుకొని వారి జ్ఞాపకార్థం వ్యవస్థాపక అధ్యక్షులు పివి శేషేందర్ రావు చలి వెంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉపేందర్ రెడ్డి హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రుల అందగాడు అలనాటి సినీహీరో శోభన్ బాబు పేరు మీద గత పద్దెనిమిది సంవత్సరాలుగా సామాజిక సేవ కార్యక్రమాలతో పాటు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం చాల సంతోషంగా ఉందని అన్నారు. నాటికీ నేటికీ అందాల నటుడు ఎవరైనా ఉన్నారంటే అది కేవలం శోభన్ బాబు అని కొనియాడారు. అంతే కాకుండా సినీ పరిశ్రమలో తనకు దగ్గర ఉన్న వ్యక్తులకు ఎన్నో మంచి, ఆర్థికపరమైన సలహాలు ఇచ్చేవారని వారన్నారు. ముఖ్యంగా మన దగ్గర ఎంతో కొంత డబ్బును భూమిని కొనుక్కొని పెట్టండి భవిష్యత్తులో మనకు భరోసానిస్తుందని చాలామందికి ఇలా సలహాలు ఇచ్చేవారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రవణ్ కుమార్, కప్పరి శంకర్ రావు, జగదీశ్, శ్రీశైలం, ఎండి సలీం, మురళి, అశోక్, రమణ, జగదీశ్ గౌడ్, కృష్ణ, డల్లీ, ప్రశాంత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్‌లో కెజిబివి విద్యార్థినుల ప్రతిభ



**కొడంగల్, ఏప్రిల్ 13(నినాదం):** ఇంటర్మీడియట్ ఫలితాల్లో కొడంగల్ లోని కస్తూరిబా గాంధీ బాలికల కళాశాలలో విద్యార్థినిలు సత్తా చాటినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ స్రవంతి తెలిపారు. మొదటి సంవత్సరం లో 76మంది విద్యార్థినులు పరీక్షలు రాయగా 70 మంది ఉత్తీర్ణత పొందారని, 92% రిజల్ట్ సాధించినట్లు ఆమె తెలిపారు. ద్వితీయ సంవత్సరం లో 61 మంది పరీక్షలు రాయగా 58 మంది ఉత్తీర్ణత సాధించగా 95% రిజల్ట్ సాధించినట్లు పేర్కొన్నారు. మొదటి సంవత్సరం బైపిసి గ్రూపు లో యు.శ్రీవర్ష 424,పి.హరుత 419,ఎంపిసి గ్రూపు లో ఎం.కీర్తన457,ఎం.భవానీ 456,టి.అనుష 456 మార్కులు సాధించారని, ద్వితీయ సంవత్సరం లో బైపిసి గ్రూపు లో జి.శిరీష 970,ఎం.ఆనంద 964 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈసందర్భంగా కళాశాల బోధన సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

## వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఎన్నిక



**కొడంగల్, ఏప్రిల్13(నినాదం):** వ్యవసాయ కార్మిక సంఘం బొంరాస్ పేట్ మండల కమిటీ ని ఆసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటయ్య ఆధ్వర్యంలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షుడిగా ఎం.వెంకటేష్, ప్రధాన కార్యదర్శి గా నవీన్, ఉపాధ్యక్షుడు గా లక్ష్మణ్, సహాయ కార్యదర్శిగా ఇ.బాలు, కోశాధికారి గా కాశప్ప లతోపాటు ఐదుగురు కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ నాయకులు మాట్లాడుతూ, వ్యవసాయ కార్మికుల హక్కుల సాధన కోసం సంఘాన్ని బలోపేతం చేస్తామని, గ్రామ స్థాయికి సంఘాన్ని విస్తరింపజేస్తామని అన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు
# ప్రజల్లో అవగాహన కల్పించాలి

**కలెక్టర్ బి. చంద్రశేఖర్**



**నల్లగొండ ప్రతినిధి ఏప్రిల్ 13 (నినాదం) :** రోడ్డు ప్రమాదాలను నివారించడంలో భాగంగా రోడ్డు భద్రతపై ప్రజలలో పెద్ద ఎత్తున అవగాహన కల్పించే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ సందర్భంగా అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి చంద్రశే ఖర్ తెలిపారు.సోమవారం రవాణా శాఖ ఆధ్వర్యంలో రవాణా శాఖ కార్యాలయంలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించడంలో భాగం గా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటిం చాలని అన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరిం చడం, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ వినియోగిం చడం తప్పనిసరి అని అన్నారు. వాహనానికి సంబంధించిన పత్రాలు కలిగి ఉండటం, వాహనం సరిగా ఉండేలా చూసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పిల్లలకు కూడా హెల్మెట్ ధరించే అలవాటు చేయాలని కోరారు.రోడ్డు ప్రమాదాల్లో ఒక కుటుంబ పెద్దను కోల్పోవడం చాలా బాధాకరమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి సురక్షితంగా ప్రయాణించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.రోడ్డు భద్రత మీద రూపొందించిన వివిధ రకాల పోస్టర్లను, ప్రచార రథాన్ని కలెక్టర్ ఆవిష్కరిం చారు.. జిల్లాలో ఉన్న 5 నేషనల్ హైవేలు, 2 స్టేట్ హైవేలపై తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను గుర్తించి, వాటి నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాల్లో జిబ్రా క్రాసింగ్‌లు, స్పీడ్ బ్రేకర్లు, వార్నింగ్ లైన్లు ఏర్పాటు చేసి ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు.పాఠశాల విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, చిన్నారులు ట్రాఫిక్ నియమాలు పాటిం చేలా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాలో పం చాయతీరాజ్, హెల్త్, విద్యాశాఖ (డీఈఓ), పోలీస్, ఆర్టీవో, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పని చేస్తున్నాయని వివరించారు. జిల్లాలోనే కాకుండా చుట్టుపక్కల వారికి కూడా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని కోరారు.ఈ రోడ్డు భద్రత వారోత్సవాల ద్వారా జిల్లాలో ప్రమాదాల సంఖ్య తగ్గి, ప్రజల్లో భద్రతపై చైతన్యం పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ఏ ఎస్ పి. రమేష్, రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ వాణి, డి టి ఓ లావణ్య, వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి ,ఆర్టిఏ మెంబర్ ఆదిరెడ్డి,మోటార్ ఇన్స్పెక్టర్లు కొండయ్య , భాస్కర్ రెడ్డి, చిరంజీవి, గోపీనాథ్, ఉషశ్రీ, సోనుప్రియ, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు




**కోదాడ,ఏప్రిల్ 13(నినాదం):** రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రజలను చైతన్యం చేయడం లక్ష్యంగా అనంతగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామ గ్రామాన రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ నవీన్ కుమార్ తెలిపారు.ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పోలీసులు, రెవెన్యూ, ఆర్‌డబి, గ్రామ పాలన అధికారుల సమన్వయంతో అన్ని గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహించారు. గ్రామ సభల్లో అధికారులు, అంగన్వాడీ, ఆశా వర్కర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామాల్లో రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేసి, వాహనదారులు హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని, వేగ నియంత్రణ పాటించాలని గ్రామస్తులతో తీర్మానాలు చేయించారు.అలాగే ప్రమాదకర రోడ్డు ప్రాంతాలను గుర్తించి చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలు రూపొందించారు.

# ఎండల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

**కలెక్టర్ రాహుల్ శర్మ**



**భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 13(నినాదం):** రోజు రోజుకు పెరుగుతున్న ఎండల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఎండలు బారి నుండి రక్షణపై సోమవారం ఐడిఓసి కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ శాఖ మన జిల్లాకు ఆరంజ్ జోన్ ప్రకటించినట్లు తెలిపారు. వేసవిలో ప్రజలు ఎండలు బారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నాయని, ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు ఆరోగ్య రక్షణ చర్యలు పాటించాలని స్పష్టం చేశారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్న సమయాల్లో ప్రజలు ఇంటి నుండి బయటకు వెళ్లకుండా ఉండాలని, ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని తెలిపారు. ఉదయం 11 నుండి సాయంత్రం 4 గంటల మధ్య ఎండ అధికంగా ఉంటుందని ప్రజలు బయటికి వెళ్లొద్దని తెలిపారు. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడ దెబ్బబారిన పడే అవకశాలున్నాయని, తద్వారా అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందన్నారు. వడదెబ్బకు గురైతే ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఎండల్లో చిన్నారులు, వయోవృద్ధులతో ప్రయాణం చేయొద్దని ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. ఇంటి నుండి బయటికి వస్తే తలకు ఎండ తగలకుండా గొడుగు, కండువా, టోపితో కవరు చేసుకోవాలన్నారు. తరచుగా మంచి నీళ్లు త్రాగాలని సూచించారు. మజ్జిగ, నిమ్మరసం, ఉప్పు పంచదార కలిపిన ద్రావణం, ఓఆరెస్ తీసుకోవాలని తెలిపారు. వదులుగా ఉన్న కాటన్ దుస్తువులు ధరించాలని తెలిపారు. ఎండలు వల్ల చర్మంపై ఎర్రటి దద్దుర్లు, పొడిబారడం లాంటి మార్పులను గమనించాలని తెలిపారు. వేడి వల్ల శరీర ఉష్ణోగ్రత పెరుగుతుందని, అలసట, నోరు ఎండి పోవడం, తల నొప్పి, ఒళ్లు నొప్పులు, వాంతులు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయక తక్షణమే సమీప ప్రభుత్వ ఆసుపత్రులల్లో వైద్య సేవలు పొందాలని తెలిపారు. అత్యవసర వైద్య సేవలకు 108 కు ఫోన్ చేయాలని అన్నారు. నిల్వ ఉన్న ఆహారం, వేపుళ్లు, ఆరు బయట ఆహార పదార్థాలుకు దూరంగా ఉండటం మంచిదని సూచించారు. ఉపాధి హామీ పథకం పనులు కూలీలు ఉదయం 6 నుండి 11, సాయంత్రం 4 నుండి 6 గంటలు వరకు పనులు చేపించాలని, పనులు జరుతున్న ప్రదేశాల్లో రక్షణ, జాగ్రత్తలు పాటించేలా షేడ్ నెట్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్మికులు పని చేస్తున్న ప్రాంతాల్లో ఎండదెబ్బ తగలకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఏఎస్పి నరేష్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధుసూదన్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ దేవేందర్, ఆర్డిఓ హరికృష్ణ, డిఆర్ డిఓ బాలకృష్ణ పాల్గొన్నారు.

## చిరుధాన్యాల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**-సిడిపిఓ మమత**




**మిర్యాలగూడ ఏప్రిల్ 13(నినాదం):** చిరు దాన్యాలు ఆరోగ్యకరం మిర్యాలగూడ సిడిపిఓ రేఖల మమత అన్నారు. సోమవారం ప్రాజెక్ట్ పరిధిలో ఎన్ఎస్పి క్యాంపు, ఇస్లాంపుర సెక్టార్ల పరిధిలోని అశోక్ నగర్ ఈదులగూడ అంగన్వాడీ కేంద్రాలలో పోషణ పక్వాడ కార్యాచరణ ప్రణాళిక స్థానిక ఆహార పదార్థాలు చిరుధాన్యాలతో (మిల్లెట్స్) ఆరోగ్యకర వంటకాల ప్రదర్శన, వంటల పోటీలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మమత మాట్లాడుతూ స్థానికంగా లభించే పోషక విలువలున్న ఆహార పదార్థాలు, ముఖ్యంగా చిరుధాన్యాలు రాగులు, సద్దలు, జొన్నలు, కొర్రలు, సామలు, అరికెలు ఉపయోగించి ఆరోగ్యకర వంటకాలను ఎలా తయారు చేయాలో తెలిపారు. తల్లులు, సంరక్షకుల మధ్య చిన్నపాటి వంటల పోటీలు నిర్వహించారు ప్రతి వంటకంలో ఉపయోగించిన పదార్థాల పోషక విలువలను, సమతుల ఆహారం ప్రాముఖ్యతను తెలిపారు. ఆరోగ్యకర వంటకాలను ఇంట్లో క్రమం తప్పకుండా తయారు చేసుకునేలా తల్లులకు అవగాహన కల్పించారు. వంటల పోటీలో ఈదులగూడ 4వ వార్డు కౌన్సలర్ పుట్టపాక శ్రీనివాస్ మిల్లెట్స్ తో జావ తయారు చేశారు. జావ పోషకవిలువల గురించి వివరించారు. తల్లులు మిల్లెట్స్ తో కూడిన రొట్టెలు చేసి వంటల పోటీని విజయవంతంగా నిర్వహించారు. మాజీ కౌన్సిలర్ ముదిరెడ్డి నర్సిరెడ్డి, మన్నెం క్రిష్ణరెడ్డి, జానకిరెడ్డి తదితరులు పోషణపై ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ టీ.కవిత సూపర్ వైజర్స్ కె.నాగమణి, నజీమ బేగం మహమ్మద్, అంగన్వాడీ టీచర్స్ లలితమ్మ, బొందు పార్వతి, రామానుజమ్మ, రజిత, జ్యోతి, గీత, షబానా, తల్లులు, గర్భిణీలు, వార్డు పెద్దలు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో జిల్లాకు చెందిన విద్యార్థిని సురక్షిత రెడ్డి ప్రతిభ



**అమరచింత, ఏప్రిల్ 13, (నినాదం):** రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో వనపర్తి జిల్లాకు చెందిన విద్యార్థిని సురక్షి త రెడ్డి ప్రతిభ కనబరిచింది. పెబ్బేరు మండలం రాంపురం గ్రా మానికి చెందిన విద్యార్థిని హైదరాబాదులోని ఆర్గా జూనియర్ కాలేజీలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతోంది. ప్రకటించిన ఫలితాల్లో బైపీసీలో సురక్షిత రెడ్డి 425/440 మార్కులు సాధించింది. విద్యార్థిని అత్యధిక ప్రతిభ కనబరచడంతో కాలేజీ యాజమాన్యం తల్లిదండ్రులు స్వాతి, ఈశ్వర్ రెడ్డి విద్యార్థిని అభినందించారు.


## రాష్ట్ర మంత్రి ఓటుతో కోఆప్షన్ సభ్యులను కైవసం చేసుకున్న కాంగ్రెస్



**అమరచింత, ఏప్రిల్ 13, (నినాదం):** అమరచింత మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం జరిగిన కోఆప్షన్ ఎన్నిక మక్తల్ శాసనసభ్యులు రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి తన ఓటుతో కాంగ్రెస్ పార్టీ నాలుగు కో- ఆప్షన్ సభ్యులను కైవసం చేసుకున్నారు. కో ఆప్షన్ సభ్యులుగా కాంగ్రెస్ నుండి తౌఫిక్ షాజహాన్ బి, సిపిఎం నుండి అజయ్ మణెమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మునిసిపల్ చైర్ పర్సన్ జింక సువర్ణ, వైస్ చైర్మన్ రాధా, కౌన్సిలర్లు రాములు వనిత, మాధవి, ఎం రాజు, విష్ణువర్ధన్ ఉషన్న లక్ష్మి సమక్షంలో కమిషనర్ ఎస్ ఎల్ బి సి కలెక్టర్ కిమ్యా నాయక్ సమక్షంలో పైన పేర్కొన్న వ్యక్తులను ప్రతిపాదించగా మంత్రి ఓటుతో ఏకగ్రీవంగా నూతన కోఆప్షన్ సభ్యులు ఎన్నికయ్యారు. ఎన్నికైన కో ఆప్షన్ సభ్యులను మంత్రి వాకిటి శ్రీహరి అభినందించారు.

## ప్రశాంతంగా ముగిసిన పది పరీక్షలు

**- హర్షం వ్యక్తం చేసిన కలెక్టర్**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** 10వ తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా విజయవంతంగా ముగియడం పట్ల జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన జడ్పిహెచ్‌ఎస్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత నెల 14న ప్రారంభమైన 10వ తరగతి పరీక్షలు జిల్లాలో సజావుగా కొనసాగి, విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు రాశారని తెలిపారు. ఎండలను దృష్టిలో ఉంచుకుని ప్రతి పరీక్షా కేంద్రంలో అత్యవసర వైద్య సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణలో ఉపాధ్యాయులు, శాఖాధికారులు, సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో పకడ్బందీగా విధులు నిర్వహించినందుకు కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మి ప్రసన్న పరీక్షా కేంద్రంలో మొత్తం 201 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మి రాజయ్య, డిపార్ట్మెంటల్ అధికారి లక్ష్మి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పట్టణ అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన కంకల కిష్టయ్య



**వలిగొండ, ఏప్రిల్ 13 (నినాదం):** వలిగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంకల కిష్టయ్య సోమవారం తన పదవికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10 సంవత్సరాల కాలం నుండి వలిగొండ పట్టణ అధ్యక్షుని పదవికి విశేష కృషి చేశానని, వ్యక్తిగత కారణాల వల్ల పార్టీకి ఎక్కువ సమయం కేటాయించ లేనందున తాను రాజీనామా చేస్తున్నట్టు తెలియజేశారు. 10 సంవత్సరాలుగా తనకు సహకరించిన పార్టీ కార్యకర్తలకు కంకల కిష్టయ్య ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## రోడ్డు భద్రత...డ్రగ్స్ నియంత్రణపై
# రేపు అవగాహన సదస్సు





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** అరైవ్ అలైవ్ కార్యక్రమంలో బాగంగా ఈ నెల 15న భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పుష్ప గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో రోడ్ సేఫ్టీ, సైబర్ క్రైమ్ నివారణ, డ్రగ్స్ నియంత్రణ, సీసీటీవీ కెమెరాల ప్రాముఖ్య తపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు భూపాలపల్లి పోలీసులు తెలిపారు. భూపాలపల్లి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అరీవ్ అలైవ్ - 2026 కార్యక్రమం భాగంగా రోడ్ భద్రత, సైబర్ నేరాల నివారణ, మత్తుపదార్థాల నియంత్రణ, సీసీటీవీ కెమెరాల ఏర్పాటుపై మునిసిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, గ్రామ సర్పంచ్‌లకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, మున్సిపల్ చైర్మెన్ బుర్ర కొమురయ్య , వైస్ చైర్మెన్ అంబాల శ్రీనివాస్‌తో పాటు పోలీస్ అధికారులు పాల్గొనను న్నట్లు తెలిపారు. ఈ సంద ర్భంగా ప్రజలకు రోడ్ భద్రతపై అవగాహన కల్పించేందుకు ముఖ్య సూచనలు చేయబడతా యని, వ్యవసాయదారులు రోడ్లపై ధాన్యం ఆరబెట్టే సమయంలో భద్రతా సూచికలు (కోన్లు/బకెట్లు) ఏర్పాటు చేయాలని, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం చేయ కూడదని, ట్రాఫిక్ నియమాలు పాటించాలని, వాహనాల మధ్య తగినంత దూరం పాటించాలని సూచించబడుతుందన్నారు. ముఖ్యంగా యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, ఆన్‌లైన్ బెట్టింగ్‌కు లొంగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించడం జరుగుతుందని, ఈ సదస్సుకు అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు హాజరు కావాలని వారు కోరారు.

## ఇంటర్ ఫలితాల్లో ర్యాంకర్‌కు కలెక్టర్ సన్మానం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** రెండు రోజుల క్రితం విడుదలైన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో ద్వితీయ ర్యాంక్ సాధించిన నరాల అంజలిని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అభినందించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థినికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిట్యాల మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యనభ్యసించిన విద్యార్థిని రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరచడం మన జిల్లాకు గర్వకారణమని, మన జిల్లా ఖ్యాతిని రాష్ట్ర వ్యాప్తం చేశారని పేర్కొన్నారు. అంజలి సాధించిన ఈ విజయం ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు. అలాగే ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపిసి గ్రూపులో 418 మార్కులు సాధించిన ప్రణితను, 456 మార్కులు సాధించిన భరణి లోకేష్‌ను కూడా కలెక్టర్ అభినందించారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధనకు ఉత్తమ విద్యా బోధన చేసిన అధ్యాపకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకన్న, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, ఇంగ్లీష్ మరియు జువాలజీ అధ్యాపకులు రమేష్, జి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు వినతి



**భూపాలపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 13(నినాదం):** ఉద్యోగుల సమస్యలపై ఈ నెల 17న భోజనం సమయంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు టీజీజేఏసీ నేతలు తెలిపారు. కలెక్టర్ రాహుల్ శర్మకు సోమవారం టీజీజేఏసీ నాయకులు వినతి పత్రంను అందజేశారు. ఉద్యోగుల దీర్ఘకాలిక పెండింగ్‌లో ఉన్న ప్రధాన సమస్యల పరిష్కారం కోసం పలు రకాల నిరసనల రూపంలో ప్రభుత్వానికి తెలియజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీజీవో అధ్యక్షురాలు విజయ లక్ష్మి, టీఎన్జీవో అధ్యక్షుడు బూరుగు రవి కుమార్ తదితరులు ఉన్నారు.

## సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**- ప్రజావాణిలో 88 దరఖాస్తుల స్వీకరణ**



**భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 13(నినాదం):** ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో అలసత్వం వహించకుండా పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి మొత్తం 88 దరఖాస్తులను స్వీకరించారు. పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు. అనంతరం కలెక్టర్ శాఖల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు. పెండింగ్ ఉన్న దరఖాస్తులను వచ్చే సోమవారం వరకు పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. దూర ప్రాంతాల ప్రజలు ప్రజావాణిలో దరఖాస్తులు ఇస్తున్నారని, పరిష్కారంలో జాప్యం జరిగితే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి అధికారి తమ విధులను బాధ్యతగా నిర్వర్తిస్తూ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డీఓ హరికృష్ణతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుద్దిల్ల శ్రీపాదరావు వర్ధంతి



**మహాదేవపూర్ ఏప్రిల్ 13, (నినాదం):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభాపతి అజాతశత్రువుగా పేరొందిన దుద్దిల్ల శ్రీపాదరావు 27 వ వర్ధంతి ని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్, పలిమెల మండలాలలోని ఆయా గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తా , మండల పరిషత్ కార్యాలయంలో, మాడ అతిథి గృహం ముందున్న శ్రీపాద విగ్రహాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు శ్రీపాదరావు చేసిన సేవలను స్మరించుకున్నారు. ఆయా మండలాలలో జరిగిన ఈ కార్యక్రమాలలో మండల పార్టీ అధ్యక్షులు అక్బర్ ఖాన్, గుండెబోయిన చిన్నన్న,జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాపు , స్థానిక సర్పంచ్ హసీనాబాను, జవ్వాజి తిరుపతి, కట్కం అశోక్, విలాస్ రావు, మాజీ ఎంపీపీ లు రాణి బాయి , కురుసంబుచ్చక్క,వామన్ రావు, యూత్ నాయకులు చక్రధర్, సంతోష్, రాఘవేంద్ర, హరీష్, మధుసూదనరావు తో పాటు ఆయా గ్రామాలలో పార్టీల నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యంగానే రోడ్డు ప్రమాదాల్లో మృతి


**-పలిమెల ఎస్సై రమేష్**



**మహాదేవపూర్ ఏప్రిల్ 13, (నినాదం):** అధిక వేగం, మద్యం సేవించి, నిర్లక్ష్యం వల్ల రోడ్డు ప్రమాదాల్లో ప్రతి సంవత్సరం ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల ఎస్సై రమేష్ అన్నారు. సోమవారం రోడ్డు భద్రతలో భాగంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ చేపట్టిన అరైవ్, అలైవ్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని సర్వాయిపేటలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం వేగం నిర్లక్ష్యం మద్యం సేవించి వాహనాలను పోవడం వల్ల వాహనదారులు ప్రమాదాల కు గురై ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రతి ఒక్కరు వాహనాలు నడిపేటప్పుడు సీట్ బెల్ట్, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రహవీర్ స్కీం గురించి వివరించారు. పలిమెల, పంకెన, సర్వాయిపేట, లింకల గడ్డ గ్రామాలలో రోడ్ సేఫ్టీ కమిటీలను ఆయా గ్రామాల సర్పంచ్ ల అధ్యక్షతన మహిళలు 8 మందితో రోడ్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేశారు. అనంతరం రహదారి భద్రత ప్రతిజ్ఞ చేయించారు. సర్పంచ్ లంగారి రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజలు వాహనదారులు యువకులు సిబ్బంది పాల్గొన్నారు.

## క్షణికావేశంలో చేసే తప్పులు కోలుకోలేని గాయాల్ని మిగులుస్తాయి

**-సీఐ వెంకటేశ్వర్లు**




**మహాదేవపూర్ ఏప్రిల్ 13, (నినాదం):** క్షణికావేశంలో చేసే తప్పులు కుటుంబాలలో జీవితంలో కోలుకోలేని గాయాన్ని మిగులుస్తాయని జయశంకర్ భూపాల పల్లి జిల్లా మహాదేవపూర్ సిఐ వెంకటేశ్వర్లు అన్నారు. సోమ వారం మండల కేంద్రంతో పాటు బొమ్మ పూర్ లో99 రోజుల ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల వల్ల కలిగే సామాజిక వ్యక్తిగత నష్టాలను ప్రజలకు వివరించారు. వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ సీటు బెల్టు తప్పనిసరిగా వాడాలని, అతివేగం, మద్యం సేవించి, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల యువత రోడ్డుపై ప్రాణాలు కోల్పోతున్నారని అవి ఆ కు టుంబాలలో కోలుకోలేని గాయాన్ని మిగిలిస్తున్నాయని' మైనర్ల కు వాహనాలు ఇవ్వకూడదని తెలిపారు. అనంతరం రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ ఎస్సైలు పవన్ కుమార్, సాయి శశాంక్, ఆయాగ్రాముల ప్రజా ప్రతినిధులు, గ్రామాల ప్రజలు, పోలీసులు పాల్గొన్నారు.

## కాళేశ్వర దేవస్థానం
## ధర్మకర్తల ప్రమాణ స్వీకారం



**మహాదేవపూర్ ఏప్రిల్ 13, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం ఆలయంలో నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్గా అవధాని మోహన్ శర్మ, ధర్మకర్తలుగా దొడ్ల అశోక్, కుంభం పద్మ, అడ్డూరి శ్రీధర్ రావు, మంచినీళ్ల దుర్గయ్య, గంధసిరి సత్యనారాయణ, సుంకరి సీతయ్య, జలవంచ సీతారాం, కాటం సత్తయ్య, శ్యాంసుందర్ దేవుడా, ఎక్స్ ఆఫీసులో మెంబెర్‌గా తనకంటి ఫణీంద్ర శర్మ లతో ఆలయ కార్యనిర్వాహణ అధికారి మహేష్ ప్రమాణస్వీకారం చేయించారు.



మల్కాజిగిరి రిపోర్టర్ సుధాకర్ కుమారుడు,కూతురు నూతన వస్త్రాలంకరణ వేడుకకు హాజరై వారిని ఆశీర్వదించిన నినాదం సిఈఓ మోహన్ పూసాల, చిత్రంలో జవహర్ నగర్ విలేకరి శ్రీనివాస్, అల్వాల్ విలేకరి శివకుమార్ తదితరులు

# ఇంటర్ ఫలితాల్లో స్కాలర్స్ విద్యార్థుల ప్రభంజనం

**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 13 (నినాదం)**

ఇంటర్ ఫలితాల్లో స్కాలర్స్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ప్రభుత్వం ప్రకటించిన ఐపిఈ– 2026 ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో గతంలో మాదిరిగా స్కాలర్స్ విద్యార్థులు ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో విజయ దుందుబి మోగించారు.ద్వితీయ సంవత్సరం బైపీసీలో బి.మహాలక్ష్మి 993 మార్కులు, అలీషాసాజి 992, సుస్మిత 991, బాంధవి 990 మార్కులు సాధించి కళాశాలకు వన్నెతెచ్చారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో కె.నర్మద 992, కె.శిరిష 991, కె.లలిత 989 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం సీఈసీ లో టి.శ్రావణి 771 మార్కులు సాధించింది. ప్రథమ సంవత్సరం బైపిసి లో డి.పల్లవి 437, నిమ్రఅఫ్రీన్ 437, బి.అక్షయలక్ష్మి 436, 434–3, 434–3, 434–2, గేయశ్రీ, అఖిల 432 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపిసి లో ఎ.బిన్ని 463 మార్కులు, జి.హర్షిత 462, శ్రీవర్షిని 462, దివ్యశ్రీ 460 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం సిఈసి లో ముస్కాన్ 406 మార్కులు సాధించింది. ఈ ఫలితాలు సాధించిన విద్యార్థులను, వీరిని ప్రోత్సహించిన అధ్యాపక, అధ్యాపకేతర బృందాన్ని, విద్యార్థుల తల్లిదండ్రులను కళాశాల ప్రిన్సిపాల్స్ ఎ.శ్రీధర్, బి. మధుసూదన్ గుప్త, డైరెక్టర్లు డాక్టర్ పి.జగదీశ్వర్, డాక్టర్ జి. వరప్రసాదరావు, డాక్టర్ బి.నాగేశ్వర్ రెడ్డి, డాక్టర్ ఎల్.సత్యనారాయణరెడ్డిలు పూల బోకేలు అందజేసి అభినందనలు తెలిపారు




## బాధ్యతతో వాహనాలు నడిపితే
# ప్రమాదాల నివారణ సాధ్యం
### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** రహదారి నియమాలు పాటిస్తూ వాహనదారులు బాధ్యతతో వాహనాలు నడిపితే రహదారి ప్రమాదాలను సమర్థవంతంగా నివారించవచ్చని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, పోలీస్, రవాణా, ఆర్ అండ్ బి, మున్సిపల్, పంచాయతీ రాజ్, వైద్య, శాఖల అధికారులతో జిల్లా రహదారి భద్రతా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం, అధిక వేగాన్ని నియంత్రించడం, హెల్మెట్ సీట్ బెల్ట్ వినియోగం వంటి చర్యలు ప్రమాదాల తగ్గింపుకు కీలకమని తెలిపారు. ముఖ్యంగా యువత రహదారి నియమాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని సూచించారు. జిల్లాలో ప్రమాదాలకు గురయ్యే బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి, ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రహదారులపై సైనేజీలు ఏర్పాటు చేయడం, వీధి దీపాల ఏర్పాటు వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని సూచించారు. రహదారులపై పశువుల సంచారాన్ని నియంత్రించాలని తెలిపారు..ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 13 నుండి వారం రోజుల పాటు నిర్వహించనున్న "అరైవ్–అలైవ్ కార్యక్రమాలను పకడ్బందీగా



నిర్వహించాలని తెలిపారు. రహదారి ప్రమాదం సంభవించినప్పుడు బాధితులను గంటలోపు ఆసుపత్రికి తరలించడం అత్యంత ముఖ్యమని, అలా సహాయం చేసిన వారికి "రహవీర్ అవార్డు"తో పాటు రూ. 25,000 నగదు ప్రోత్సాహకంగా అందజేయనున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీలో సర్పంచ్ అధ్యక్షతన రహదారి భద్రతా కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ రహదారి నియమాలను పాటించి సురక్షిత ప్రయాణానికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఎఎస్పీ నరేష్ కుమార్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్ అండ్ బి ఈఈ రమేష్, ఆర్టీఓ సంధాని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. మధుసూదన్, ఆర్డీఓ హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, డివిజనల్ పంచాయతీ అధికారి మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు... సీఎం అపాయింట్మెంట్..!
## వివరాలు వెల్లడించిన మంత్రి అడ్లూరి

**జగిత్యాల ప్రతినిధి ఏప్రిల్ 13 నినాదం**




జగిత్యాల పాత కాంగ్రెస్ నాయకులకు సోమ వారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అపాయింట్మెంట్ ఇచ్చారు. జిల్లా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సారథ్యంలో సీనియర్ ద్వితీయ శ్రేణి నాయకులంతా కలిసి తమ గోడును వెల్లబోసుకునే కార్యక్రమం అనివార్య కారణాల వల్ల వాయిదా పడింది. ఈ విషయమై నినాదం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను ఫోన్ ద్వారా సంప్రదిస్తే కాంగ్రెస్ నాయకులు స్వర్గీయ శ్రీపాదరావు వర్ధంతి కార్యక్రమం ఉండడం మూలంగా మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి మంథని వెళ్లాల్సి వచ్చిందని దీంతో కాంగ్రెస్ నాయకులను కల్పించే అపాయింట్మెంట్ వాయిదా పడింది అన్నారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా కొంత అన్ ఈజీగా ఉండటం మూలంగా మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు తిరిగి అపాయింట్మెంట్ ఇచ్చారన్నారు. కచ్చితంగా జగిత్యాల కాంగ్రెస్ నాయకులను ముఖ్యమంత్రి ముందు ప్రవేశపెట్టడానికి ఎలాంటి ఇబ్బందులు లేవన్నారు. మంగళవారం అంబేద్కర్ జయంతి ఉండడంతో సాయంత్రం నాలుగు గంటలకు సీఎం అపాయింట్మెంట్ దొరుకుతుందా అనే సందేహాలు కూడా వ్యక్తం అవుతున్నాయి. మంత్రి అడ్లూరి ఇచ్చిన మాట ప్రకారం జగిత్యాల నియోజకవర్గానికి చెందిన పాత కాంగ్రెస్ నాయకులందరూ నేడు అనగా మంగళవారం సాయంత్రం 4 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ కానున్నట్లు మంత్రి వెల్లడించారు.

## రిజర్వాయర్ వద్దు
# మా భూమి మాకు ముద్దు
### డిండి లిఫ్ట్ ఇరిగేషన్ రిజర్వాయర్ ను నిలిపి వేయాలని కలెక్టర్ కి వినతి



**కల్వకుర్తి ఏప్రిల్ 13 (నినాదం)**

వెల్దండ మండల పరిధిలోని అజిలాపూర్,ఇర్విన్ గ్రామాలలో నిర్వహించే డిల్లి లిఫ్ట్ ఇరిగేషన్ రిజర్వాయర్ ప్రతిపాదనను విరమించుకోవాలని అని భూ నిర్వాసితులు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కుమార్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈనెల 4 వ తేదీ భూ నిర్వాసితులకు అందిన నోటీసుల ప్రకారం గ్రామ సభ నిర్వహించి కల్వకుర్తి ఆర్ డి ఓ కి రాత పూర్వకంగా రైతుల ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది అని వారు గుర్తు చేశారు.గ్రామంలో ఒకటి రెండు ఎకరాల భూమి ఉన్న చిన్న కారు రైతులే చాలా వరకు ఉన్నామని బూములు కోల్పోతే మా ఉపాధి కోల్పోయి రోడ్డున పడతామని వినతి పత్రం లో పేర్కొన్నారు. రిజర్వాయర్ పేరుతో మొత్తం 180.30 ఎకరాల భూమి కొల్పతమని కులవృత్తి ని నమ్ముకొని జీవిస్తున్న గౌడన్నలకు మా భూమి లో ఉన్న ఈత చెట్టు తాటి చెట్టు కోల్పోయి ఉపాధి పరంగా తీవంగా నష్టపోవడం జరుగుతుంది అని కుటుంబాలు రొడ్డున పడడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో,సర్పంచ్ సిద్ధగోని రమేష్ గౌడ్, భూ నిర్వాసితులు మల్లేష్,మహేష్, ఈశ్వర్,వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.







## కండలు పెంచి..
# కొత్త లుక్‌లో ఎన్టీఆర్
### డ్రాగన్ కోసం ఎన్టీఆర్ కసరత్తులు


జూనియర్ ఎన్టీఆర్ , స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న డ్రాగన్‌పై అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ న్యూ లుక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ అభిమానుల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేసింది. తాజాగా బయటకు వచ్చిన లుక్లో ఎన్టీఆర్ కండలు తిరిగిన దేహంతో, బీస్ట్ మోడ్‌లో కనిపిస్తున్నారు. సన్నని నడుముతో క్లాసిక బ్యాక డబుల్ బైసెప్స్ పోజ్‌లో ఆయన ట్రాన్స్‌ఫర్మేషన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పవర్‌ఫుల్ యాక్షన్ పాత్ర కోసం ఎన్టీఆర్ కఠినమైన ట్రైనింగ్ , ప్రత్యేక డైట్‌ను ఫాలో అవుతున్నట్లు తెలుస్తోంది. జిమ్‌లో ప్రాక్టీస్ చేస్తున్న ఫోటోను షేర్ చేస్తూ ఇది కష్టపడి తెచ్చుకున్న కండలు..కొన్నవి కావు.. అని ఆయన రాసిన క్యాప్షన్ కూడా వైరల్ అవుతోంది. ఇటీవల ఎన్టీఆర్ లుక్పై కొంత అసంతృప్తి ఏర్పడిందని, దాని వలన షుటింగ్ నిలిచిపోయిందంటూ ప్రచారం జరిగిన విషయం తెలిసిందే. అయితే దీనిపై చిత్ర నిర్మాతలు స్పష్టత ఇచ్చారు. ఆ వార్తల్లో ఎలాంటి నిజం లేదని, ఇది కేవలం రెగ్యులర్ షెడ్యూల్ బ్రేక మాత్రమేనని తెలిపారు. ప్రస్తుతం షుటింగ్ అనుకున్న ప్రణాళిక ప్రకారమే కొనసాగుతోందని పేర్కొన్నారు. ఇప్పటికే జోర్డాన్‌లో ఒక షెడ్యూల్ పూర్తయినట్లు సమాచారం. అలాగే హైదరాబాద్ సమీపంలోని శంషాబాద్ ప్రాంతంలో కూడా కీలక సన్నివేశాలు చిత్రీకరించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఎన్టీఆర్‌పై యాక్షన్ సీక్వెన్స్‌లను చిత్రీకరించారని సమాచారం. తదుపరి షెడ్యూల్ కోసం భారీ సెట్స్ నిర్మాణం జరుగుతోంది. ఈ సినిమాలో విలన్ పాత్రపై కూడా ఆసక్తికర చర్చ నడుస్తోంది. తొలుత మలయాళ నటుడు టోవినో థామస్ ఈ పాత్రలో నటిస్తారని ప్రచారం జరిగింది. కానీ డేట్స్ సమస్యల కారణంగా ఆయన ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నట్లు వెల్లడించారు.

NINADAM CINEMA

# ఏ పర్ఫెక్ట్ మ్యాచ్ సీరిస్
### ఆకట్టుకుంటున్న సారా అర్జున్ -ఇషాన్ ఖట్టర్

ప్రస్తుతం సోషల్ మీడియా మొత్తం ఒకే జంట గురించి చర్చించుకుంటోంది. అదే సారా అర్జున్ –ఇషాన్ ఖట్టర్. వీరిద్దరూ కలిసి నటించిన మైక్రో సిరీస్ 'ఏ పర్ఫెక్ట్ మ్యాచ్' ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటూ ట్రెండింగ్‌లో దూసుకుపోతోంది. కేవలం కొన్ని ఎపిసోడ్లతోనే ఈ జంట ఇంటర్నెట్‌లో మోస్ట్ ఫేవరెట్ జోడీగా మారిపోవడం విశేషం. ప్రముఖ దర్శకురాలు జోయా అక్తర్ సహకారంతో రూపొందిన ఈ సిరీస్‌లో ప్రేమకథను ఒక కొత్త కోణంలో చూపించారు. నిత్యజీవితంలో ఎదురయ్యే చిన్న చిన్న సంఘటనలను సెర్చ్ ఇంజిన్ కాన్సెప్ట్‌తో మేళవిస్తూ కథను నడిపించడం ఈ సిరీస్ ప్రత్యేకత. ఇప్పటివరకు విడుదలైన ఎపిసోడ్లు మంచి స్పందనను రాబట్టగా ప్రతి ఎపిసోడ్‌తో ప్రేక్షకుల్లో ఆసక్తి మరింత పెరుగుతోంది. ముఖ్యంగా సారా –ఇషాన్ మధ్య ఉన్న నేచురల్ కెమిస్ట్రీ ఈ సిరీస్‌కు ప్రధాన బలం. సాధారణంగా కనిపించే మాస్ లేదా క్లిష్టమైన పాత్రల కంటే వీరి మధ్య ఉన్న ఫ్రెష్ వైబ్ ప్రేక్షకులను బాగా కనెక్ట చేస్తోంది. వారి సంభాషణలు, భావోద్వేగాలు చాలా సహజంగా ఉండటంతో యూత్‌లో ఈ జంటకు మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. ఇక నెటిజన్లు అయితే ఈ జంటను పెద్ద తెరపై కూడా చూడాలని డిమాండ్ చేస్తున్నారు. ఇద్దరూ కలిసి ఫుల్ లెంగ్త్ సినిమా చేస్తే బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ ఖాయం అంటూ కామెంట్లు చేస్తున్నారు.






# బాలకృష్ణ, గోపీచంద్ కాంబో
### థమన్ మ్యూజిక్ డైరెక్టర్‌గా ఫిక్స్



నటసింహం నందమూరి బాలకృష్ణ మరియు మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని కలయికలో తెరకెక్కుతున్న తాజా చిత్రంపై సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే అనౌన్స్‌మెంట్‌తోనే హైప్ క్రియేట్ చేసిన ఈ ప్రాజెక్ట్ ఇప్పుడు మ్యూజిక పనులతో మరో అడుగు వేసింది. ఈ సినిమాకు సంగీత దర్శకుడు ఎస్.ఎస్. థమన్ ఇప్పటికే మ్యూజిక సిట్టింగ్స్ ప్రారంభించారు. తాజా సమాచారం ప్రకారం, రెండు ట్యూన్స్‌ను పూర్తిచేసిన థమన్, వాటిలో ఒక సాంగ్‌కి ప్రముఖ లిరిసిస్ట్ అనంత్ శ్రీరామ్‌తో పాట రాయించినట్టు తెలుస్తుంది. ఈ సాంగ్‌ను హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో గ్రాండ్‌గా చిత్రీకరించేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఈ సాంగ్ షుట్ పూర్తయ్యిన వెంటనే అక్కడే ఒక కీలక యాక్షన్ సీక్వెన్స్‌ను కూడా చిత్రీకరించనున్నట్లు సమాచారం. భారీ సెట్స్, విజువల్ గ్రాండియర్‌తో ఈ సన్నివేశాలు సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయని చిత్ర వర్గాలు చెబుతున్నాయి.




Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787